ప్రజాశక్తి

మంగళవారం 23 డిసెంబర్ 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

పేదల పొట్టగొడుతున్న కేంద్రం

ఉపాధి హామీ చట్టం రద్దుపై వామపక్షాలు, ప్రజా దళిత సంఘాల నిరసన

ప్రజాశక్తి-గుంటూరు, సత్తెనపల్లి

గ్రామీణ పేదల పొట్టగొట్టే విధంగా కేంద్రప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో వికసిత భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవిక మిషన్ పథకాన్ని తీసుకురావటం దుర్మార్గమని వామపక్ష పార్టీల నాయకులు విమర్శించారు. ఉపాధి హామీ చట్టం రద్దుకు వ్యతిరేకంగా సోమవారం గుంటూరు హిమనీ సెంటర్లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన, పల్నాడు జిల్లా సత్తెనపల్లిలోని నిరసన ప్రదర్శన, అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఎం, కాంగ్రెస్, ప్రజా, దళిత సంఘాల ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టారు. గుంటూరులో నిరసనకు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బి.ముత్యాలరావు అధ్యక్షత వహించగా సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజి, సిపిఐ జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎం.నాగేశ్వరరావు, నగర కార్యదర్శి ఎ.అరుణ్ కుమార్, సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ నాయకులు ఎన్.కృష్ణ, జనతాదళ్ (యునైటెడ్) పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లపనేని సాంబశివరావు, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, సత్తెనపల్లి దీక్షకు సిపిఎం మండల కార్యదర్శి పి.మహేష్ అధ్యక్షత వహించగా పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ మాట్లాడారు. వామపక్షాలు చేసిన పోరాటల ఫలితంగా యుపిఎ-1 ప్రభుత్వం తుచ్చిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని ఎన్‌డిఎ ప్రభుత్వం అంచెలంచెలుగా నిర్వీర్యం చేస్తూ చివరకు పీక నులిమేసిందన్నారు. రెండు దశాబ్దాలుగా గ్రామీణ పేదలకు ఉపాధి గ్యారెంటీ చేస్తూ వలసలు తగ్గించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కొత్త చట్టాన్ని తేవటం అన్యాయన్నారు. కొత్త పథకంలో పేర్కొన్న అనేక అంశాలు పేదలకు తీవ్ర అన్యాయం చేసేవిగా ఉన్నాయన్నారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే ఇప్పుడు 60 శాతానికి తగ్గించి, మిగిలిన వాటిని రాష్ట్రాలపై

▶ 2లో

సమగ్రంగా వక్ఫ్ భూముల సర్వే

గుంటూరు జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలోని వక్ఫ్ బోర్డుకు చెందిన భూములను పూర్తిస్థాయిలో సర్వేచేసి హద్దులు ఏర్పాటుకు వక్ఫ్ బోర్డు, సర్వే, రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా ఆదేశించారు. కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లాస్థాయి ఇంటర్ డిపార్ట్మెంటల్ కమిటీ సమావేశం సోమవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మైనార్టీ సంక్షేమ శాఖ జారీ చేసిన ఉత్తర్వులు మేరకు జిల్లా వక్ఫ్ ఆఫీసర్‌గా జిల్లా రెవెన్యూ అధికారి, మండల వక్ఫ్ ఆఫీసర్‌గా తహశీల్దార్ వ్యవహరిస్తూ వక్ఫ్ భూములు ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వక్ఫ్‌బోర్డ్ అధికారులను సమన్వయం చేసుకుంటూ వక్ఫ్ భూములను నిర్దేశిత మార్గదర్శకాలు ప్రకారం సర్వే జరిగేలా రెవెన్యూ డివిజన్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలన్నారు. వక్ఫ్ భూముల ఆక్రమణలు, రిజిస్ట్రేషన్లపై వక్ఫ్ బోర్డు అధికారులు లిఖిత పూర్వకంగా వివరాలు అందిస్తే సంబంధిత అధికారులతో విచారణ చేయించి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. సర్వే పూర్తయిన భూములు ఆక్రమణ కాకుండా రక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశు తోష్ శ్రీవాస్తవ, నగరపాలక సంస్థ కమిషనర్ పులి శ్రీనివాసులు, తెనాలి సబ్ కలెక్టర్ సంజనా సిన్హా, జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్‌కె ఖాజావలి, జిల్లా రిజిస్ట్రార్ డి.శైలజ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నిందితులు వివరాలు వెల్లడిస్తున్న ఎస్పీ.. చిత్రంలో వెనక ముసుగుల్లో నిందితులు.. కింద ముందు భాగంలో స్వాధీనం చేసుకున్న నగదు..

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్టు

13.60 లక్షలు స్వాధీనం - ఆన్‌లైన్‌లో మరో రూ.5 లక్షలు ఫ్రీజ్

ప్రజాశక్తి-గుంటూరు

ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకులను, బెట్టింగ్‌లో పాల్గొన్న ఆరుగుర్ని పట్టాభిపురం పోలీసులు గుంటూరు, వికాస్‌నగర్ 3వ లైన్‌లో అరెస్ట్ చేశారు. వారి నుండి రూ.13.60 లక్షలు స్వాధీనం చేసుకోవడంతోపాటు ఆన్లైన్లో మరో రూ.5 లక్షలకుపైగా మొత్తాన్ని ఫ్రీజ్ చేశారు. 8 మొబైల్ ఫోన్లు, 1 ల్యాప్‌టాప్ స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సోమవారం వెల్లడించారు. గుంటూరు వెస్ట్ డీఎస్పీ అరవింద్ పర్యవేక్షణలో పట్టాభిపురం సీఐ గంగా.వెంకటేశ్వర్లు, తన సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా 8 మంది పట్టుబడ్డారని చెప్పారు. వీరిలో ఒక నిందితుడైన తాతినేని శ్రీనివాసరావు పదేళ్లుగా ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తున్నాడని, యర్రబోతుల విజయభాస్కరరెడ్డితో కలిసి బెట్టింగ్ కార్యకలాపాల్లో పాల్గొంటున్నాడని ఎస్పీ తెలిపారు. వీరు ఇతరులను ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు అలవాటు చేసి, యాప్‌ల ద్వారా బాల్ టు బాల్ బెట్టింగ్ నిర్వహించేవారని, అంతర్జాతీయ, జాతీయ, లీగ్ మ్యాచ్‌ల సమయంలో తాతినేని శ్రీనివాసరావు తన మొబైల్ ఫోన్‌లో సృష్టించిన వాట్సాప్ గ్రూప్ ద్వారా సభ్యులకు సమాచారం అందిస్తూ బెట్టింగ్ నిర్వహించేవాడని, రూ.100 నుండి రూ.10 వేల వరకు ఈ బెట్టింగులు ఉండేవని తెలిపారు. సోమవారం ఆస్ట్రేలియాలో జరుగుతున్న బిగ్‌బాష్ లీగ్ 9వ మ్యాచ్ సందర్భంగా బెట్టింగ్ నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో పోలీసులు దాడి చేసి, నిర్వాహకులతో పాటు బెట్టింగ్‌లో పాల్గొన్న వారిని

▶ 2లో

నిరక్షరాస్యులతో అఆలు దిద్దించండి : పల్నాడు కలెక్టర్

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నిరక్షరాస్యులందరితో అ ఆలు దిద్దించి అక్షర పల్నాడు సాకారం చేద్దామని పల్నాడు జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా పిలుపునిచ్చారు. అక్షర ఆంధ్ర, హరిత గోపాలం, స్వమిత్వ, గ్రామాల్లో పన్నుల సేకరణ వంటి అంశాలపై నరసరావుపేటలోని తన క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సోమవారం సమీక్షించారు. జిల్లాలో గుర్తించిన 1,27,565 నిరక్షరాస్యులకు తరగతులు నిర్వహించాలని, ముఖ్యంగా స్వయం సేవా సంఘాల మహిళలకు చదవడం, రాయడంతో పాటూ ఆర్థిక అక్షరాస్యత, స్వయంగా వ్యాపారం చేసుకునేందుకు అవసరమైన నైపుణ్యాలు అందించాలని ఆదేశించారు. నియోజకవర్గానికి ఒక సామూహిక గోశాల నిర్మాణానికి ఉపాధి హామీ ద్వారా ఒక్కో నియోజకవర్గానికి రూ.10 లక్షల నిధులు అందిస్తామన్నారు. 50 సెంట్లలో గోశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలన్నారు. పశు గ్రాసం కోసం ఇబ్బందులు లేకుండా హరిత గోపాలం పథకం ద్వారా ఏడాది పాటూ గ్రాసం పెంచే విధంగా వ్యక్తిగత, సామూహిక, సంస్థాగత గడ్డి పెంపకాన్ని ప్రోత్సహించాలన్నారు. గ్రామాల్లో ఇళ్ల, స్థలాల హద్దులు నిర్ణయించే స్వమిత్వ సర్వే వేగవంతం చేయాలని ఆదేశించారు. పన్నుల సేకరణలో వెనకబడిన పంచాయతీ అధికారుల వివరణ తీసుకున్నారు. గ్రామ వార్డు సచివాలయాల సిబ్బంది చేస్తున్న సర్వేలను పూర్తి చేయాలన్నారు. సమీక్షలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థులు రూపొందించిన నమూనాలను పరిశీలిస్తున్న కలెక్టర్

శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు

విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవరచుకోవాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా అన్నారు. ప్రభుత్వ బాలుర ఉర్దూ పాఠశాలలో విద్యాశాఖ నిర్వహించిన విద్యా, వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) ముగింపు కార్యక్రమంలో సోమవారం కలెక్టర్ పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, సైన్స్ పట్ల ఆసక్తి పెరగటానికి ఇటువంటి సైన్స్ ఫెయిర్‌లు ఉపయోగపడతాయన్నారు. ఒక అంశంమీద స్పష్టమైన నిర్ధారణ అవసరమని, అందుకు శాస్త్రీయ దృక్పథం తోడ్పడుతుందని చెప్పారు. ఉన్నత స్థాయికి వెళ్లటానికి, పోటీ పరీక్షల్లో విజయం సాధించటానికి శాస్త్రవేత్తగా రాణించటానికి శాస్త్రీయ దృక్పథం అవసరమని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తుకు గట్టి పునాదులు వేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉన్నత పాఠశాలలకు ప్రత్యేక అధికారులను నియమించామని, పదవ తరగతిలో నూరుశాతం ఉత్తీర్ణతకు దృష్టి సారించామని చెప్పారు. జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ షేక్ సలీం బాషా మాట్లాడుతూ విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థి, ఉపాధ్యాయ వ్యక్తిగత, బృందాల వారీగా నిర్వహించామన్నారు. అనంతరం సైన్స్ ఫెయిర్‌లో విద్యార్థులు తయారు చేసిన నమూనాలను కలెక్టర్ పరిశీలించి, ఉత్తమ ప్రదర్శనలకు బహుమతులు అందజేవారు.

విశాఖ నుండి గంజాయి

తరలిస్తున్న వారిలో ఒకర్ని అరెస్టు చేసి 3.5 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్న పోలీసులు

- 2 లో

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా అవగాహన

ప్రజాశక్తి - పెదనందిపాడు

మాదక ద్రవ్యాలకు వ్యతిరేకంగా 'సంకల్పం' ప్రోగ్రాంలో భాగంగా స్థానిక ఆర్ట్ అండ్ సైన్స్ కాలేజీలో సోమవారం సదస్సు నిర్వహించారు. ఎస్ఐ సి.హెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులందరూ మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు. మాదకద్రవ్యాల రవాణాకు కానీ మాదకద్రవ్యాలు ఉపయోగించే వారికి కానీ సహాయ సహకారాలు అందిస్తే కేసులు నమోదు చేస్తామని చెప్పారు. డ్రగ్స్ కి అలవాటు అయినా వారు తమ న్యూరాన్స్ మరియు బ్రెయిన్ మీద డ్రగ్స్ ప్రభావంతో విచక్షణ కోల్పోయి ప్రవర్తించడమే కాకుండా వారు వివిధ నేరాలలో పాల్గొని తమ తల్లితండ్రులకు అపకీర్తి తెస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్, పొగాకు వంటి మత్తుపదార్థాలకు దూరంగా ఉంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ప్రఖ్యాత గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన డిఆర్ ప్రభాకర్రావును అధ్యాపకులు సన్మానించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గుర్రం వీర రాఘవయ్య, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

క్రికెట్ బెట్టింగ్ నిర్వాహకుల అరెస్టు

(మొదటి పేజీ తరువాయి)

అరెస్టు చేశారన్నారు. పట్టుబడ్డవారిలో తాతినేని శ్రీనివాసరావు, యర్రబోతుల విజయ భాస్కరరెడ్డితోపాటు, షేక్ సలీం, తిరుమలశెట్టి నాగు, కోటపాటి వెంకటరెడ్డి, దొడ్డ శ్రీకాంత్, జిల్లెలముడి బ్రహ్మతేజ, పల్లె సుధాకర్ ఉన్నారు. వీరిని కోర్టులో హాజరుపర్చనున్నట్లు ఎస్పీ చెప్పారు. జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ బృందం చేసిన దాడుల్లో 62 కేసులు నమోదయ్యాయని, వీటిల్లో ఆర్గనైజ్డ్ పేకాట - 24 కేసులు, ఆర్గనైజ్డ్ వ్యవభిచారం - 11 కేసులు, గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు సంబంధించి - 14 కేసులు, ఇతర నేరాలకు సంబంధించి 13 కేసులు ఉన్నాయని ఎస్పీ వివరించారు. బెట్టింగ్ కేసును ఛేదించిన పట్టాభిపురం సిఐ గంగా వెంకటేశ్వర్లును ఎస్సై కె.నాగేంద్రను, వెస్ట్ డీఎస్పీ అరవింద్‌ను ఎస్పీ అభినందించారు. కార్యక్రమంలో ఎస్బి డీఎస్పీ శ్రీనివాసులు, సిఐ ఎ. శ్రీనివాస్ పాల్గొన్నారు.

పేదల పొట్టగొడుతున్న కేంద్రం

(మొదటి పేజీ తరువాయి)

మోపిందని, గతంలో గ్రామ సభల ఆమోదంతో పనులు చేసేవారని, ఇప్పుడు కేంద్రం ఆమోదించాలని చెప్పారు. ఒక వైపు నిధులను పెద్ద సంఖ్యలో కోత కోస్తూ పనిదినాలు వంద నుండి 125 రోజులకు పెంచాలని చెప్పటం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఇకపై కేంద్రం నోటిఫై చేసిన ప్రాంతాల్లోనే ఉపాధి పనులు ఉంటాయన్నారు. నిధుల భారం పెరిగి రాష్ట్రాలు క్రమంగా చట్టం అమలును నిలిపివేసే ప్రమాదం ఉందని చెప్పారు. కొత్త చట్టాన్ని తక్షణమే రద్దు చేసి, పాత చట్టాని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కుటుంబాలు గడవక ఇబ్బందులు పడుతున్న పేదలు గ్రామాల్లోని పెత్తందార్ల వద్దకెళ్లి ప్రాధేయ పడాల్సిన అవసరం లేకుండా పనిచేసుకొని బ్రతకడానికి ఉపాధి హామీ చట్టం ఉపయోగపడిందని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.శ్రీనివాసరావు, షేక్ ఖాసీం షహిద్, ఎ.నికల్సన్, షేక్ మస్తాన్‌వలి, ఎం.సాంబశివరావు, రాజేశ్వరరావు, కె.నాగేశ్వరరావు, సిపిఐ నాయకులు ఆర్.అంజిబాబు, జె.చైతన్య, షేక్ వలి, జగన్నాథరావు, కె.రంగారావు పాల్గొన్నారు. సత్తెనపల్లి దీక్షలో సిపిఎం రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు జి.చలమయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు డి.జ్ఞానరాజ్ పాల్, పౌర హక్కుల సంఘం రాష్ట్ర నాయకులు సిహెచ్.చంద్రశేఖర్, సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, వివిధ సంఘాల నాయకులు ఎ.వీరబ్రహ్మం, డి.అమూల్య, జి.మల్లేశ్వరి, జె.రాజ్ కుమార్ మాట్లాడారు.

విశాఖ నుండి గంజాయి

తరలిస్తున్న వారిలో ఒకర్ని అరెస్టు చేసి 3.5 కిలోల సరుకును స్వాధీనం చేసుకున్న పోలీసులు

ప్రజాశక్తి - కాకుమాను

గంజాయిని తరలిస్తున్న వారిని పట్టుకోవడంతోపాటు వారి నుండి 3.5 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు వివరాలను కాకుమాను పోలీస్‌స్టేషన్‌లో సిఐ జి.శ్రీనివాసరావు, ఎస్ఐ ఏకనాథ్‌తో కలిసి డీఎస్పీ భానోదయ సోమవారం వెల్లడించారు. డీఎస్పీ కథనం ప్రకారం.. మండలంలోని కరుణ రూరల్ గోడౌన్ సమీపంలో ఎస్ఐ ఏకనాథ్ తన సిబ్బందితో కలిసి ఆదివారం వాహనాలను తనిఖీ చేస్తున్నారు. ఈ సందర్భంగా గుంటూరు నుండి వస్తున్న ఆటోను తనిఖీ చేస్తుండగా అందులోని ఇద్దరు పరారయ్యేందుకు యత్నించారు. వీరిలో 17 ఏళ్ల యువకుణ్ణి పోలీసులు పట్టుకుని పరిశీలించగా అతనివద్ద బ్యాగులో 3.5 కిలోల గంజాయి దొరికింది. పట్టుబడ్డ వ్యక్తి బాపట్ల మండలం చెరువు జమ్ములపాలెం గ్రామానికి చెందిన వానిగా, పరారైన వ్యక్తి దేవరకొండ రంజిత్‌గా పోలీసులు గుర్తించారు. వీరిద్దరూ విశాఖపట్నం వెళ్లి అక్కడ ఒడిశాకు చెందిన ఇద్దరి నుండి 3.5 కేజీల గంజాయిని కిలో రూ.8

వేల చొప్పున కొనుగోలు చేసి తెస్తున్నట్లు నిందితుడు విచారణలో అంగీకరించాడు. పరారైన వ్యక్తినీ త్వరలోనే అరెస్టు చేస్తామని డీఎస్పీ చెప్పారు.

డిఎంహెచ్ఒ ఆఫీసు ఎదుట 104 ఉద్యోగులు ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

104 ఉద్యోగులకు భవ్య హెల్త్ కేర్‌సర్వీస్ సంస్థ ఉద్యోగులకు చేస్తున్న అన్యాయాన్ని నిరశిస్తూ ఉద్యోగులు సోమవారం డిఎంచ్ఒ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. అనంతరం డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వం 104 ఉద్యోగుల సమస్యలను పరిష్కరించకపోవటం వల్ల నేడు రాష్ట్ర వ్యాప్తంగా సామూహిక సెలవులు పెట్టుకొని కలెక్టరేట్ల వద్ద ధర్నాలు చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా ఏపి 104 మొబైల్ మెడికల్ యూనిట్ ఎంప్లాయీస్ యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు బి.లక్ష్మణరావు మాట్లాడుతూ 104 ఉద్యోగులకు తగ్గించిన వేతనాలు, రద్దు చేసిన క్యాజువల్ లీవులు పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. 104 ఉద్యోగులపై భవ్య యజమాని వేధింపులు అరికట్టాలనిచ, రాష్ట్ర కార్యదర్శి చాట్ల రాంబాబుకు ఇచ్చిన సస్పెన్షన్ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరారు. సమస్యల పరిష్కారం కోసం పనిచేసే వారిపై వేధింపులకు పాల్పడాలని చూస్తే పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఇప్పటివరకు ఏ సంస్థ కూడా పే స్లిప్పులు ఇవ్వకుండా లేదని భవ్య హెల్త్ కేర్ ఎందుకు ఇవ్వట్లేదని ప్రశ్నించారు. ఐదేళ్లు దాటిన డ్రైవర్లకు స్లాబ్ వేతనాలు చెల్లించాలన్నారు. డిఈవోలకు డ్యూటీలను విధించకుండా జీవో ప్రకారం రూ.18500 వేతనాలు చెల్లించాలని, ప్రజలకు

అవసరమైన అత్యవసర మందులు 104 వాహనంలో అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా యాజమాన్యం మొండి వైఖరి వీడి సమస్యలు పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.సురేష్ కుమార్, శ్రీహర్ష, కోశాధికారి ఐ.నాగులు, నాయకులు ఏడుకొండలు, సత్యరాజ్, బాలకృష్ణ, జి.సుబ్బారావు, శంకర్, విజయ్, సాయిరాం, వెంకట్రావు, హరి, విజయ్ పాల్గొన్నారు.

కష్టపడేవారికి ఆకాశమే హద్దుగా విజయావకాశాలు

మాట్లాడుతున్న మల్లవరపు బాలలత

ప్రజాశక్తి - ఎఎన్‌యు

సాంకేతికతను ఉపయోగించుకుంటూ కష్టపడేవారికి విజయవతాలు అవకాశమే హద్దుగా మారిపోతాయని మినిస్ట్రీ ఆఫ్ డిఫెన్స్ మాజీ డిప్యూటీ డైరెక్టర్ మల్లవరపు బాలలత అన్నారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ప్రథమ సంవత్సర న్యాయ విద్యార్థుల స్వాగతోత్సవ కార్యక్రమానికి ఆమె గౌరవ అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఏ మేరకు సక్సెస్ అయ్యామనేది ముఖ్యం కాదని ఎంతమంది జీవితాలలో మార్పులు తేగలిగామనేది ముఖ్యమని చెప్పారు. కోర్సు పూర్తి అయ్యాక ఏమి చేయాలో ఆలోచించడం కంటే కోర్సు ఆరంభంలోనే వారు ఏమి కావాలనుకుంటున్నారో నిర్ణయించుకొని ప్రణాళికలను రూపొందించుకోవాలని సూచించారు. పరీక్షలప్పుడే కాకుండా పాఠ్యాంశాలను నేర్చుకునే క్రమంలో ప్రతిరోజు జరిగే తరగతి గదిలోని పాఠ్యాంశాల పట్ల కూడా సీరియస్‌గా ఉండగలిగితే వారికి విజయం మరింత తథ్యమన్నారు. ప్రపంచంలోనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం రికార్డ్ సాధించిన క్రీడాకారుడు మెస్సి, ప్రపంచ దిగ్గజ వ్యాపారి ఎలాన్ మస్క్ వంటి జీవిత గాథలను కథల రూపంలో వివరించి ప్రేరణ కలిగించారు. గతంలో మెడికల్, ఇంజనీరింగ్ రంగాలకి ఉన్న ప్రాధాన్యత నేడు న్యాయ రంగంలో కూడా పెరిగిపోవటంతో అనేకమంది ఈ కోర్సు పట్ల ఆకర్షితులవుతున్నారని వీరికి ప్రపంచ స్థాయి అవకాశాలు కూడా ఉంటున్నాయని చెప్పారు. యూనివర్సిటీ లా బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్ పర్సన్, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ డిపార్ట్మెంట్ ఆఫ్ లీగల్ స్టడీస్ విభాగాధిపతి ప్రొఫెసర్ ఎస్.విజయలక్ష్మి మాట్లాడుతూ ఈ విభాగం న్యాయ విద్యార్థులకు అన్ని విధాలుగా తోడ్పడుతూ వారి జీవన, విద్యా ప్రమాణాలను పెంపొందించడానికి కృషి చేస్తుందన్నారు. నాణ్యమైన న్యాయ విద్య కోసం అనుభవం కలిగిన అధ్యాపకులతో బోధనను విద్యార్థులకు అందిస్తున్నట్లు చెప్పారు. క్రమశిక్షణ, కృషి, పట్టుదలతో ప్రతి విద్యార్థి మసులుకోగలిగితే విశ్వవిద్యాలయంలో అందించే విద్యతో వారు ఉన్నత శిఖరాలను అధిరోహించగలరని చెప్పారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు కమ్యూనిటీ సోషల్ రెస్పాన్సిబిలిటీ ప్రోగ్రాం ఆఫీసర్ మండూరి వెంకటరమణ బహుమతులు అందించారు. న్యాయవిభాగపు అధ్యాపకులు డాక్టర్ పి.వెంకటరమణ, డాక్టర్ ఎస్.చంద్రశేఖర్, డాక్టర్ సురేష్ చెన్నం, డాక్టర్ రామకోటిరెడ్డి, డాక్టర్ రామకృష్ణ బాబా, పరుచూరు కుమారి, దినకర్, మనోజ్, సైకాలజీ అధ్యాపకురాలు ప్రమీలా రాణి పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ పై దాడి

ప్రజాశక్తి - తెనాలి : బైక్ కు సైడ్ ఇవ్వలేదన్న కారణంగా ఆటో డ్రైవర్ పై దాడికి పాల్పడిన వ్యక్తులపై పోలీసులు కేసు నమోదు చేశారు. రూరల్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చేబ్రోలు మండలం శలపాడుకు చెందిన ఆటో డ్రైవర్ ఆదివారం రాత్రి తెనాలి నుండి వెళుతుండగా అంగలకుదురు వద్ద బైక్‌కు సైడ్ ఇచ్చే విషయమై యువకులతో ఘర్షణ జరిగింది. డ్రైవర్‌పై యువకులు దాడి చేసి గాయపర్చారు. బాధితుడు సోమవారం ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

26న ఎవి సుబ్బారావు పురస్కార ప్రదానోత్సవం

ప్రజాశక్తి - తెనాలి : ఆంధ్ర గాన కోకిల బిరుదాంకితులు, అంతర్జాతీయ పౌరాణిక రంగస్థల కళాకారులు ఎవి సుబ్బారావు పురస్కారాన్ని ఈనెల 26న ప్రదానం చేయనున్నట్లు ఏవి సుబ్బారావు రంగస్థల సేవా సమాఖ్య కన్వీనర్ ఆరాధ్యుల నాగరాజు వెల్లడించారు. కార్యక్రమ పోస్టర్ ఆవిష్కరణ అనంతరం ఆయన మాట్లాడుతూ ఈనెల 26న జయప్రకాష్ చౌక్ లోని ఏవి సుబ్బారావు విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ప్రత్యేక వేదికపై పురస్కార ప్రదానోత్సవం జరుగుతుందని చెప్పారు. ఎవి సుబ్బారావు 14వ పురస్కారాన్ని అభినవ అర్జున బిరుదాంకితులు కురిటి సత్యం నాయుడు కు, 15వ పురస్కారాన్ని ప్రముఖ క్లారినెట్ విద్వాంసులు చింతలపూడి కోటేశ్వరరావుకు ప్రధానం చేయనున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా పూర్ణ శ్రీ నాట్య కళా సమితి ఆధ్వర్యంలో పలు పద్య నాటక ఘట్టాలను ప్రదర్శించనట్లు చెప్పారు. ముఖ్య అతిథులుగా సినీ మాటలు రచయిత బుర్రా సాయి మాధవ్, ఏపీ నాటక అకాడమీ చైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ పాల్గొననున్నట్లు చెప్పారు.

అట్టహాసంగా ముగిసిన వివిఐటియూ యువజనోత్సవం

ప్రజాశక్తి -పెదకాకాని

నంబూరులోని వాసిరెడ్డి వెంకటాద్రి ఇంటర్నేషనల్ టెక్నలాజికల్ యూనివర్శిటీలో జాతీయస్థాయి యువజనోత్సవం వివా-వివిఐటియు 2025-26 వేడుకలు ఉత్సాహపూరిత వాతావరణంలో సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా క్రీడా, సాంకేతిక, సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఆటపాటలతో విద్యార్థులు ఉర్రూతలూగించారు. వేలమంది విద్యార్థులు పాల్గొన్న ఈ వేడుకల్లో సాహితీ ప్రహేళిక, ఆధునిక అష్టావధానం, జానపద, శాస్త్రీయ నృత్యం, సంగీతం వంటి అంశాలతో పాటుగా ది త్రోన్ ఛాలెంజ్, సైబర్ క్లాష్, బ్రెయిన్ బజ్, కాంపోనెంట్స్ క్లాష్, ఎలక్ట్రోబిడ్జ్, వైర్ వార్స్, క్యాడ్ బిల్డర్స్ అంశాలు, బాస్కెట్ బాల్, వాలీబాల్, హ్యాండ్ బాల్, ఖోఖో క్రీడలు నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన ఫ్లాష్ మాబ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ముగింపు వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరైన విజ్ఞాన్ విద్యాసంస్థల అధినేత లావు రత్తయ్య, వివిఐటియు ఛాన్సలర్ వాసిరెడ్డి

విద్యాసాగర్ పోటీల్లో విజేతలకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఛాంపియన్ చిత్ర హీరో రోషన్, హీరోయిన్ అనస్వరారాజన్ బృందం, వానర చిత్రం హీరో అవినాష్ తిరువీధుల, హీరోయిన్ సిమ్రాన్ చౌదరి సందడి చేశారు.

IN THE COURT OF THE ADDL. SENIOR CIVIL JUDGE, NARASARAOPET.
I.P. No. 36/2025

Between :
1) Yerramsetty Ramulu
2) Yerramsetty Hanumantha Rao (Babji)
□. Petitioners
and
1) Phirangula Siva Ganga Devi
2) Phirangula Anjaneyulu
3) Sunkara Jahnavi
4) Sunkara Girijadevi
5) Balisetty Padmavathi
6) Raghavarapu Pitchaiah
7) Raghavarapu Balaji
8) Malisetty Rambabu
9) Raghavarapu Sarala
10) Thota Badraiah
11) Malisetty Venkata Koteswara Rao
12) Appisetty Sujatha
13) Annapragada Dhanalakshmi
14) Sake Suresh Kumar
15) Mamidi Venkata Srikar
16) Kasireddy Vijaya Bhaskara Reddy
17) Rella Saritha
18) Meena Bharat Kumar
19) Telaprolu Sireesha
20) Turlapati Chinni
21) Jakka Tejaswi
22) Jakka Koteswari
23) Jakka Venkateswarlu
24) Jakka Lakshmi Priyanka
25) Nagiri Vevekananda Murthy
26) Miriyala Suresh Babu
27) Gabbita Hanuman
28) Gabbita Sudheer Kumar
29) Gabbita Lakshmi Ramana Murthy
30) Murarisetty Gopala Babu
31) Murarisetty Venkata Ranganadh
32) Gunda Radhika Lokeswari
33) Ravipati Usha Rani
34) Ravipati Govinda Rao
35) Ravipati Chakradhar
36) Arvapalli Govinda Rao
37) Rajyalakshmi Motars
38) Dr. Yeruva Bali Joji Reddy
39) Jampani Madhavi Latha
40) Kota Naga Siva Jyothi
41) Matte Vasudeva Rao
42) Dronadula Konda
43) Vanama Venu
44) Vanama Nithin Kumar
45) Vanama Raviteja
46) Vanama Sarala Devi
47) Vanama Rajesh
48) Vuddisetty Aruna Kumar
49) Sadhu Sivanjaneyulu
50) Reddy Rama Rao
51) Sadhu Sambasiva Rao
52) Akula Dhanalakshmi
53) Vuddisetty Sankara Rao
54) Meena Revanth
55) Meena Radha Devi
56) Meena Divya Rupasri
57) Meena Vasudeva Rao
58) P. Aruna
59) Madaka Anjani Devi
60) P. Satheesh Kumar
61) Namala Appa Rao
62) Namala Vasanthi
63) Padmam Mattgaiah
64) Namala Pushpalatha
65) Namala Amarendra Babu
66) Namala Manideep
67) Mohammad Nissar
68) Mohammad Kulsum
69) Kanchuparthi Satyanarayana
70) Kanchuparthi Dhanalakshmi
71) Samhbuni Anantha Vijaya Kishore
72) Kalavakolanu Venkatappaiah Sastry
73) Sambhuni Susila
74) Mahavadi Syamala
75) Malladi Venkata Koteswara Rao
76) Tallam Hanumantha Rao
77) Kalavakolanu Krishna Kumari
78) Mahavadi Kameswari
79) Kalavakolanu Satyanarayana Murthy
80) Vangala Raghuvamsi
81) Seelam Srinivasa Rao
82) Vangala Rajya Sri
83) Mahavadi Padmavathi
84) Pamidi Annapurna
85) Mahavadi Pavan Kumar
86) Pilla Yamika
87) Pilla Venkateswara Rao
88) Vepuri Nagarani
89) Pudota Rayanna
90) Pudota Thomasamma
91) Pudota Ananth
92) Pudota Ramadevi
93) Anantha Gopi Nadh
94) Chinnam Balasubrahmanyam
95) Sakila Umadevi
96) Telaganeni Sridhar
97) Ayanavolu Rajendra Prasad
98) Arvapalli Prasada Rao
99) Javvaji Anuradha
100) Mulagondla Srinivasa Reddy
101) Pothireddy Sitarvamma
102) Baddigam Venkayamma
103) Mulagondla Hema Vastala
104) Gottipati Lakshmi Narayana
105) Mallepeddi Sambasiva Rao
106) Sagireddy Kiranmai
107) Talla Adilakshmi
108) Agnigundala Parvathi
109) Nandyala Sailaja
110) Teledevarlapalli Sumalatha
111) Vangipurapu Venkateswara Rao
112) Kovuri Seethamahalakshmi
113) Koppula Koteswaramma
114) Sri Venkateswarlu
115) Tirumalasetty Seshagiri Rao
116) CPT Venkata Kotaiah
117) Nagasarapu Rupesh Gupta
118) Nagasarapu Subbaraya Gupta
119) Yerramsetty Ashok Kumar
120) Sabbitti Ramadevi
121) Atluri Koteswara Rao
122) Atuluri Kotaiah Swamy
123) Atluri Vijetha
124) Kaja Satyavani
125) Adusumalli Mangamma
126) Muddana Venkata Rao
127) Mamidi Lakshmi Ranganadh
128) Meena Ramakrishna
129) Chinta Sai Lakshmi
130) Donta Venkata Narayana
131) Ravvarapu Venkateswara Rao
132) Gollamudi Koteswara Rao
133) Vuddandapurapu Ramachandra Rao
134) Kotta Samul Kiran
135) Dheekonda Venkateswarlu
136) Nagiri Malathi
137) Nagiri Maha Lakshmi
138) Chilukuri Rama Rao
139) Chilukuri Hanumantha Rao
140) Veeragandam Krishna Murthy
141) Chilukuri Srinivasa Rao Chowdary
142) Kolla Padma
143) Obulapuram Lakshmi Sujatha
144) Pasupuleti Venkata Narayana
145) Marrireddy Durgamba
146) Kancheti Srinivasa Rao
147) Narapusetty Raghava Rao
148) Vikkurthi Chennakesava Rao
149) Vikkurthi Ramadevi
150) Jampani Suman
151) Koritala Pusphavathi
152) Bandlamudi Subba Rao
153) Kovuri Pedababu
154) Jasti Narayana
155) Alla Venkata Swamly Naidu
156) Inturi Madhavi
157) Inturi Ravibabu
158) Kora Srinivasa Reddy
159) Gaddam Purushowttama Raju
160) Gunda Narayana
161) Mandava Bhagyalakshmi
162) Mandava Seshagiri Rao
163) Mandava Puja Sai Mohan
164) Vipparla Punna Reddy
165) Veluri Lavanya
166) Eedara Anuradha
167) Mallavarapu Sundara Raju
168) Ramisetty Sobhanadheeswara Rao
169) Adapala Hanumantha Rao
170) Goli Purnachandra Rao
171) Gade Ravichandra
172) Krosuri Ramana Kumar
173) Krosuri Maruthi Kumar
174) Maddala Prasanna
175) Nallamsetty Vijaya Maheswari
176) Mellacheruvu Hanumalatha
177) Mellacheruvu Sambasiva Sastry
178) Baruri Venkata Lakshmi Narasamma
179) Malladi Jajavani Suvarchala
180) Mellacheruvu Usha Rani
181) Mellacheruvu Sityarama Sastry
182) Sontineni Koteswara Rao
183) Adapala Pavan Surya
184) Dasari Kalyan
185) Marisetty Venkata Naga Malleswara Rao
186) Agnigundala Siva Prasad
187) Anne Prabhakar
188) Talathoti Prabhakara Rao
189) Vasireddy Uma Devi
190) Obulapuram Koteswara Rao
191) Alla Rama Ratna Kishore
192) Baapatu Narendra Reddy
193) Yalavarthi Venkata Siva Rao
194) Ravuri Jhansi Lakshmi
195) Jakka Eswaramma
196) Avvaru Murali
197) Jakka Narasamma
198) Sireesha Koteswara Rao
199) Chittiprolu Ramakotaiah
200) Marella Srinivasa Rao
201) Chintala Muralidhara Rao
202) V. Sri Bharathi
203) Meena Lakshmi Rajyam
204) Kollapudi Prabhavathi
205) Devireddy Sarojini
206) Gaddabattena Sobha Rani
207) Ravvarapu Sri Devi
208) Gopu Raghunadha Reddy
209) Ravvarapu Suresh
210) Kanamarlapudi Hemaraju Venkateswara Gupta
211) Shaik Hussain Ahmmad
212) Gabbiita Sai Prasad
213) Shaik Reshmi
214) Shaik Mastan Vali
215) T.Srinivasa Reddy
216) Vuddandapu Ranga Susila
217) Vuddandapu Sasikala Devi
218) Attaluri Kusuma Kumari
219) Kavati Siva Kumari
220) Tirumalasetty Chandrasekhar
221) Gonam Padmavathi
222) Kolisetty Sasikala Devi
223) Kannesani Kalyan Sankar
224) Yella Syamalamba
225) Gopavarapu Venkata Rama Rao
226) Kokku Kiran
227) Nandyala Kapala Devi
228) Sambelu Venkaobu Rao
229) Boyana Panduranga Rao
230) Ikkurthi Satyanarayana
231) Alla Suseela
232) Alla Kalyana Rao
233) Pachala John Louis
234) Pachala Antony Peeter
235) Thulabhandulla Gowrishanker
236) Mandava Suman Kumar
237) Mandava Prameela Devi
238) Rajanala Venkata Siva Subramanya Satya Vara Prasad
239) Bandarupalli Srinivasa Rao
240) Anisetty Rajasekhar
241) Koduripati Savitri
242) Vallepu Yedukondalu
243) Potti Praveen
244) Potti Ramanjaneyulu
245) Kala Chandrasekhara Babu
246) Gopavarapu Lakshmi
247) Makkena Anjaneyulu
248) Machavarapu Mallikarjuna Rao
249) Jonnala Siva Madhava Reddy
250) Dodda Mamatha
251) Dodda Ramakrishna
252) Krosuri Mallikarjuna Rao
253) Krosuri Pavan Kumar
254) Bonala Seshi Reddy
255) Bonala Neeraja
256) Madaka Jayalakshmi
257) Gowturi Siva Prasad
258) Sakila Sivannarayana
259) Dogiparthi Lakshmi Kotiratnam
260) Marisetty Hariprasad
261) Meena Ansuyamma
262) Gade Swamy Reddy
263) Nali Pullaiah
264) Marella Surya Subramanyam
265) Kolisetty Rambabu
266) Bondili Mastan Singh
267) Rajya Lakshmi Prasad
268) Pulusu Rajeswari
269) Nadimpalli Jagannadham
270) Kattamuri Venkata Swapna Priya
271) Varikunta Venkateswarlu
272) Talluri Ramakrishna Prasad
273) Kanna Siva Mohana Rao
274) Neelam Siva Parvathi
275) Neelam Shaimila
276) Anantha Edukondalu
277) Manchala Vijaya Bhaskar
278) Alla Vijaya Kumar
279) Cheemakurthi Naveen Kumar
280) Yerramreddy Tirupathi Reddy
281) Tanuboddi Atchireddy
282) Balaji Automotives
283) Sadineni Haribabu
284) Vumma Bala Chandra Reddy
285) Yella Bharathi Lakshmi Devi
286) Tupakula Subbaiah
287) Bondili Narayana Singh
288) Kalavakolanu Vijaya Naga Jyothi
289) Potukuchi Sandeep
290) Meena Dinesh
291) Murarisetty Akhil Mohan
292) Arvapalli Ramesh
293) Galaba Venkatesh
294) Gopisetty Aruna
295) T. Aparna
296) Pudota Vijaya Rani
297) Battula Vishnuvardhana Rao
298) Mulagondia Nitya Manikanta Reddy
299) Karumanchi Srinivasa Rao
300) Kalpataruvu Chits (Pvt.)
301) Venkata Tirumala Chits (Pvt.)
302) Official Receiver □. Respondents

పై నెంబరు ఐ.పి లోని పిటీషనరు తనను ఇన్‌సాల్వెంటుగా డిక్లేర్ చేయమని కోరుచూ దాఖలు చేసిన పిటీషనులో ఎవరికైనా ఏవిధమైన అభ్యంతరములు వగైరాలు వున్నయెడల తెలుపుకొన వలసినదిగా కోరుతూ శ్రీయుత కోర్టువారు జనరల్ నోటీసు నిమిత్తం ది.06-01-2026న వాయిదా వేసినారు. సదరు వాయిదా తేదీన ఉదయం 10-30 గం.ని॥లకు పై కోర్టువారి ఎదుట స్వయంగాకానీ, మీ తరపున అడ్వకేట్ గారి ద్వారా కానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల శ్రీయుత శ్రీకోర్టువారిచే మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

శ్రీయుత కోర్టువారి ఉత్తర్వుల ప్రకారము
వాయిదా తేది:06-01-2026

M.P.VENKATESWARA REDDY
Advocate for Petitioners,
Narasaraopet, Ph.9849946166.

సిఐటియు అఖిల భారత మహాసభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి-గుంటూరు

విశాఖపట్టణంలో సిఐటియు అఖిలభారత 18వ మహాసభల సందర్భంగా జనవరి 4వ తేదీన జరిగే ప్రదర్శన, బహిరంగ సభలో ఆటో, ట్రాన్స్‌పోర్ట్ కార్మికులు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆలిండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.శివాజీ పిలుపునిచ్చారు. సోమవారం హిందూ కళాశాల సిగ్నల్స్ కూడలి వద్ద ఆటో కార్మికులతో కలిసి మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శివాజీ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలలో పెనుమార్పులు చేస్తూ కార్మికులపై భారాలు మోపుతున్నాయని అన్నారు. మహాసభలో చివరి రోజు జరిగే ర్యాలీ, బహిరంగ సభలలో ఆటో, లారీ, టాటా మ్యాజిక్ తదితర కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు, యూనియన్ నాయకులు బి.ముత్యాలరావు, షేక్ మస్తాన్ వలి, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

నోటీసు ప్రకటన
మహారాజశ్రీ నరసరావుపేట అడిషనల్ సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్) వారి కోర్టులో
ఐ.పి. 3/2025

బిట్వీన్ :
తోట పిచ్చయ్య .... పిటీషనరు
మరియు
ముచ్చుమారి సుబ్బారెడ్డి వగైరాలు ... రెస్పాండెంట్లు
టు
3) చీమల సరస్వతి భర్త శ్రీనివాసరెడ్డి, బుచ్చిబాపన్నపాలెం, రొంపిచర్ల మండలం, పల్నాడుజిల్లా.
23) అడ్డగళ్ళ నాగేశ్వరరావు, తండ్రి : నరసింహారావు, బొడ్డురాయి సెంటర్, దొండపాడు, నరసరావుపేట మండలం
25) అరిగల వెంకట్రావు, తండ్రి : కోటయ్య, మెయిన్ బజారు, గోళ్ళపాడు, ముప్పాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
36) గంగూరి శ్రీలక్ష్మి, భర్త : చిన్న వీరభద్రయ్య, కొత్తపల్లి, నకరికల్లు మండలం, పల్నాడుజిల్లా.
37) కొల్లూరి అంబారావు, తండ్రి :హనుమంతరావు, కుమ్మరి బజారు, దొండపాడు, నరసరావుపేట మండలం.
39) సిరిపల్లి సంజీవరావు, తండ్రి : వెంకటస్వామి, చేజర్ల, నకరికల్లు మండలం, పల్నాడుజిల్లా.
40) నంబుల కొండయ్య, తండ్రి : వెంకటేశ్వర్లు, కుందుర్రు వారిపాలెం, ముప్పాళ్ళ మండలం, పల్నాడుజిల్లా.
43) షేక్ మస్తాన్, తండ్రి : తెలియదు, ఎస్.సి. కాలనీ, చేజర్ల, నకరికల్లు మండలం, పల్నాడుజిల్లా.
45) కుంబా నాగేశ్వరరావు, తండ్రి : తెలియదు, బ్రహ్మంగారి గుడి దగ్గర, దొండపాడు, నరసరావుపేట మండలం, పల్నాడుజిల్లా.

పై నెంబరు ఐ.పి. పిటీషన్‌లోని ఇందలి రెస్పాండెంట్లుకి ఎన్ని పర్యాయములు నోటీసులు జారీ చేసినను గ్రామంలోనే వుండికూడా తీసుకొనని కారణంగా పేపరు పబ్లికేషన్ ద్వారా మీకు నోటీసు నిమిత్తం ది. 31-12-2025వ తేదీకి వాయిదా వేసి వున్నారు. ఆ రోజున మీరు ఉదయం 10-30 గం.లకు పై కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, అడ్వకేటు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనియెడల పరోక్షమందు తీర్మానించబడును.

వాయిదాతేది : 31-12-2025
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
ఈషా లీగల్ అసోసియేట్స్
పి.హరినాథబాబు,
పిటీషనర్ తరపు అడ్వకేట్స్,
ఈషా సదన్, అరండల్‌పేట, నరసరావుపేట.
సెల్ :

IN THE COURT OF HONOURABLE ADDITIONAL CIVIL JUDGE (SENIOR DIVISON) NARASARAOPET
IP.No.15 OF 2024

Between:-
1)Shaik Yelavarthipati Vali
2)Shaik Yelavarthipati Shabbeer
...Petitioners
Vs
R20: Syed Shajeer, S/o. Mastan, Karampudi(V&M), Palnadu Dist.
R31: Kumari@ Kumari Mastrey W/o. Mohan, Vinukonda Road, Karampudi(V&M), Palnadu Dist.
R37: Thanda Saida S/o. Chinna Silar, Macherla Road, Karampudi(V&M), Palnadu Dist. ...Respondents

పై నెంబరు I.P దావాలో పిటీషనర్స్ ఇందలి రెస్పాండెంట్స్ పై I.P దాఖలు చేసి సదరు పిటీషనర్స్‌ను ఇన్‌సాల్వెనర్స్‌గా డిక్లేర్ చేయమని కోరియున్నారు. సదరు I.P లోని రెస్పాండెంట్స్ R20, R31& R37 లకు శ్రీ కోర్టువారు పంపించిన నోటీసులను ఉండి కూడా తీసుకోకుండా ఉద్దేశ్యపూర్వకంగా తిప్పి పంపుచున్నారు. సదరు విషయాన్ని కోర్టు వారి దృష్టికి తీసుకొని వెళ్ళగా శ్రీ కోర్టువారు ప్రత్యామ్నాయ సర్వీసు క్రింద సదరు పై పేపరుకు ఆర్డరు ఇచ్చియున్నారు. పబ్లికేషన్ నిమిత్తం దీనినే ప్రత్యామ్నాయ సర్వీసుగా భావించి సదరు R20, R31& R37 ప్రతివాదులు కోర్టుకు హాజరు కాగలరు. ది.30-12-2025 ఉదయం 10-30 గం.లకు కోర్టుకు మీరు కానీ, మీ తరపున అడ్వకేటు ద్వారా గానీ హాజరయి మీ ఆక్షేపణలు తెలుపగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా తేది:30-12-2025
సమయం: ఉదయం 10-30గం.లకు
సింధుకూరి శ్రీనివాసరావు, సింధుకూరి అఖిల,
అడ్వకేట్స్, నరసరావుపేట పల్నాడు జిల్లా,
నరసరావుపేట సెల్ నెం.**9440219852.**

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.61/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ...DISPUTANT
AND
MRS. K.INDIRA AND OTHERS ...OPPONENTS
TO,
OPPONENT NO.1.MRS.KANNA INDIRA, W/O.KANNA BHUSANKARA RAO, OCC:DENTAL DOCTOR, R/O.F.NO.721, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI. OCC:PROP.M/S.KSL SEA
OPPONENT NO.2.MR.KANNA BHUSANKARA RAO, S/O.K.SRIMANNARAYANA, OCC:PROP.M/S.KSL SEA FOODS, GOKARNA MATAM ROAD, NIZAMPATNAM. R/O.F.NO.721, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 2 of you and 4 others for recovery of Rs.18,18,230/- (Rupees Eighteen Lakhs Eighteen Thousand Two Hundred and Thirty Only) and the same is posted to 30-12-2025 for the appearance of you i.e., Opponent Nos.1 and 2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

NOTICE
BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS AT NARASARAOPET
DISPUTE NO.66/2025

Between:
M/S.MARGADARSI CHIT FUND (P) LTD., NARASARAOPET. REP BY ITS FOREMAN/BR.MANAGER ....DISPUTANT
AND
MRS. K.INDIRA AND OTHERS ..OPPONENTS
TO,
OPPONENT NO.1.MRS.KANNA INDIRA, W/O.KANNA BHUSANKARA RAO, OCC: DENTAL DOCTOR, R/O.F.NO.721, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI.
OPPONENT NO.2.
MR.KANNA BHUSANKARA RAO, S/O.K.SRIMANNARAYANA, OCC: PROP.M/S.KSL SEA FOODS, GOKARNA MATAM ROAD, NIZAMPATNAM. R/O.F.NO.721, MAPPLE BLOCK, RAIN TREE PARK APARTMENTS, OPP: NAGARJUNA UNIVERSITY, KAJA (P), MANGALAGIRI.

Please take notice that the above dispute is filed against Opponent Nos.1 and 2 of you and 4 others for recovery of Rs.3,76,569/- (Rupees Three Lakhs Seventy Six Thousand Five Hundred and Sixty Nine Only) and the same is posted to 30-12-2025 for the appearance of you i.e., Opponent Nos. 1 and 2 before the Deputy Registrar of Chits, Narasaraopet, O/o.District Registrar, Narasaraopet at 10.30 A.M., if you failed to attend the O/o.Deputy Registrar of Chits, on that day the matter will be heard and decided exparte basis on the material available.

(BY ORDER OF THE DEPUTY REGISTRAR OF CHITS, NARASARAOPET)
G.V.SUBRAHMANYAM
ADVOCATE FOR DISPUTANT

తీర్మానాన్ని వ్యతిరేకిస్తూ బయటకు వస్తున్న వైసిపి కౌన్సిలర్లు

గురజాల నుండి జంగమహేశ్వరపురాన్ని వేరు చేస్తూ తీర్మానం

ప్రజాశక్తి - గురజాల

నగర పంచాయతీ అయిన గురజాల నుండి జంగమహేశ్వరపురాన్ని వేరు చేస్తూ తీర్మానం నగర పంచాయతీ సమావేశంలో ఆమోదం పొందింది. అయితే ఈ తీర్మానాన్ని చైర్మన్ కూడా వ్యతిరేకించడం గమనార్హం. నగర పంచాయతీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన సమావేశంలో తీర్మానాన్ని కమిషనర్ ప్రవేశపెట్టారు. జంగమహేశ్వరపురం విడిపోవడానికి అనుకూలంగా 11 మంది సభ్యులు ఓటు వేయగా, ఏడుగురు సభ్యులు వ్యతిరేకిస్తూ సమావేశం నుండి బయటకు వచ్చారు. వీరిలో చైర్మన్ ఎనుముల పవన్ కూడా ఉన్నారు. నిరసన నేపథ్యంలో టిడిపి-వైసిపి శ్రేణుల మధ్య ఉద్రిక్త వాతావరణం ఏర్పడగా ఇరుపక్షాలను పోలీసులు చెదరగొట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఎఎం రెడ్డి ఫార్మసీలో ముగిసిన క్రీడోత్సవాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట మండలం పెట్లూరివారిపాలెంలోని ఎఎంరెడ్డి స్మారక ఫార్మసీ కళాశాలలో రెండ్రోజులుగా జరుగుతున్న క్రీడోత్సవాలు సోమవారం ముగిశాయి. ఈ సందర్భంగా కళాశాల కార్యదర్శి అట్లూరి శాంతి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడోత్సవాలు విద్యార్థుల్లో నూతన ఉత్తేజాన్ని, క్రీడాస్ఫూర్తిని నింపాయన్నారు. రానున్న రోజుల్లో ఇటువంటి క్రీడోత్సవాలను మరెన్నో నిర్వహిస్తామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.భార్గవ్ భూషణ్‌రావు మాట్లాడుతూ రాష్ట్రం నలుమూలల నుండి ఫార్మసీ కళాశాలల జట్లు ఈ క్రీడోత్సవంలో పాల్గొన్నాయని చెప్పారు. ఇదిలా ఉండగా పురుషుల విభాగం కబడ్డీలో ఎఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల, ఖోఖోలో ఎఎం.రెడ్డి ఫార్మసీ కళాశాల, చెస్‌లో చేబ్రోలు హనుమయ్య కళాశాల, క్యారమ్స్‌లో ఎఎం. రెడ్డి కళాశాల జట్లు విజయం సాధించాయి. మహిళల విభాగంలో త్రోబాల్ చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల, ఖోఖోలో ఎంరెడ్డి ఫార్మసీ కళాశాల, చెస్‌లో ఎఎంరెడ్డి కళాశాల క్యారమ్స్‌లో చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కళాశాల విజేతలుగా నిలిచినట్లు ప్రిన్సిపాల్ వెల్లడించారు.

క్రికెట్ జిల్లాస్థాయి విజేతగా వెల్దుర్తి ఉపాధ్యాయుల జట్టు

ప్రజాశక్తి - వెల్దుర్తి : పల్నాడు జిల్లా స్థాయిలో ఉపాధ్యాయులకు నిర్వహిస్తున్న క్రీడా పోటీల్లో భాగంగా క్రికెట్‌లో మండల ఉపాధ్యాయుల జట్టు విజేతగా నిలిచింది. రాష్ట్రస్థాయికి ఎంపికైన జట్టును మండల విద్యాశాఖ అధికారి ఎమ్‌డి ఖాసీం అభినందించారు. రాష్ట్రస్థాయిలో వచ్చే నెలలో జరిగే పోటీల్లోనూ ఉత్తమ ప్రదర్శనతో విజయం సాధించాలని ఆకాంక్షించారు.

వైసిపిలో విభేదాలు - నాయకుల వరుస రాజీనామాలు

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

వైసిపి సత్తెనపల్లి నియోజకవర్గ సమన్వయకర్తగా వ్యవహరిస్తున్న గజ్జల సుధీర్ భార్గవరెడ్డికి ఊహించని షాక్ తగిలింది. ఆయన ఒంటెద్దు పోకడలతో ఏకపక్షంగా వ్యవహరిస్తున్నారంటూ పలువురు వైసిపి ప్రజా ప్రతినిధులు, పార్టీ మండలాల అధ్యక్షులు, క్రియాశీలక నాయకులు రాజీనామాలు చేయడం సంచలనమైంది. రాజుపాలెం మండలం గణపవరం గ్రామానికి చెందిన వైసిపి క్రియాశీలక నాయకుడు, గత ప్రభుత్వంలో మండల అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా పనిచేసిన మర్రి సుబ్బారెడ్డిని పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు వచ్చిన ఆరోపణపై సస్పెండ్ చేశారు. రాజుపాలెం మండలంకో ఆప్షన్ సభ్యుని ఎంపికలో సుధీర్ భార్గవ్‌రెడ్డికి, సుబ్బారెడ్డికి మధ్య విభేదాలు తలెత్తాయి. ఈ అంశంలో వాగ్వివాదాలు జరగా కొన్ని అనూహ్య పరిణామాలతో సుధీర్ భార్గవ్‌రెడ్డి ఫిర్యాదు మేరకు అధిష్టానం చర్యలు తీసుకుంది.

నియోజకవర్గంలో అంతర్గతంగా కొనసాగుతున్న అనేకవిభేదాలు ఇప్పుడు బహిరంగంగా బయటపడడంతో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. కీలకమైన ప్రజాప్రతినిధులు, వివిధ హోదాల్లో ఉన్న నేతలు ఒకరి తర్వాత ఒకరు రాజీనామాలు చేయడం వైసిపిలో కలకలం రేపుతోంది. సమన్వయకర్త సుధీర్ భార్గవ్‌రెడ్డి వ్యవహారం ఏకపక్షంగా ఉందని, కావాలనే అంబటి రాంబాబు గ్రూపు అనే ముద్ర వేసి, వారిని పూర్తిగా పక్కన పెట్టినట్లు వారు ఆరోపిస్తున్నారు. మరికొంతమంది నేతలు బహిరంగంగా అసత్రుప్తి వ్యక్తం చేస్తుండగా ఇది నాయకుల రాజీనామాతో ఒక్కసారిగా బయటపడింది. పార్టీ నిర్ణయాల్లో తమను సంప్రదించడం లేదని, స్థానిక కార్యకర్తలకు న్యాయం జరగడం లేదని, కేవలం ఒక గ్రూపునకే ప్రాధాన్యం ఇస్తున్నారని అసంతృప్త నేతల ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా మండల, గ్రామస్థాయి నాయకులను పూర్తిగా విస్మరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. ఈ క్రమంలోనే సత్తెనపల్లి మండల అధ్యక్షుడిగా ఉన్న రావిపాటి పురుషోత్తం తన పదవికి రాజీనామా చేయడం చర్చనీయాంశంగా మారింది. సత్తెనపల్లి జెడ్పీటీసీ నాగేశ్వరమ్మ రాజీనామా విభేదాల స్థాయిని తెలియజేస్తోంది. ఎస్సీ సెల్ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చిలకా జయపాల్, రాజుపాలెం మండలానికి చెందిన ఎంపిపి తెలుకుట్ల రాజేశ్వరి, ఉప్పలపాడు ఎంపిటిసి భద్రరెడ్డి, గణపవరం-1 ఎంపిటిసి మంచు నందనం తదితరులు రాజీనామా చేసినట్లు సమాచారం.

ఫ్లెక్సీల చించివేత-పాకాలపాడులో ఘర్షణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లి మండలం పాకాలపాడులో జగన్ పుట్టినరోజు సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి విగ్రహం వద్ద వైసిపి నేతలు ఫ్లెక్సీల ఏర్పాటు చేశారు. వాటిని ఆదివారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు చించేశారు. ఇది టిడిపి వారి పనేనంటూ వైసిపి నాయకులు ఘర్షణకు దిగారు. ఈ క్రమంలో టిడిపి కార్యకర్త కాల్వపల్లి శ్రీనివాసరెడ్డిపై ఇనుపరాడ్డుతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. గ్రామానికి చెందిన పెద్ద గోపిరెడ్డి మరికొంతమంది దాడి చేసి గాయపరిచారనే బాధితుని ఫిర్యాదులో రూరల్ పోలీసులు కేసు నమోదు చేశారు.

మిట్టపల్లి రమేష్‌కు బాలోత్సవ కమిటీ శుభాకాంక్షలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసరావుపేట ఇంజినీరింగ్ కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్ పుట్టినరోజు సందర్భంగా ఆయన్ను పల్నాడు బాలోత్సవం అధ్యక్షులు ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాల మేనేజింగ్ డైరెక్టర్ షేక్ మస్తాన్ షరీఫ్, కార్యదర్శి కట్టా కోటేశ్వరరావులు సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. సత్కరించి జ్ఞాపికను అందజేశారు.

కార్ల తాకట్టు మోసాల ముఠా అరెస్టు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇటీవల కాలంలో కార్ల తాకట్టు మోసాలపై పెద్ద ఎత్తున చర్చ జరుగుతున్న నేపథ్యంలో ఇలాంటి కేసుకు సంబంధించిన వివరాలపై పల్నాడు జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు సోమవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈ నెల 12న శ్రీనివాసరెడ్డి అనే వ్యక్తి ఫిర్యాదు మేరకు గతేడాది ఆగస్టు 24న తన స్విఫ్ట్ కారును ఆంజనేయులు అనే వ్యక్తి వద్ద రూ.1.50 లక్షలకు తాకట్టు పెట్టగా వాహనం తిరిగి తీసుకునే సమయంలో తాకట్టు పెట్టుకున్న వ్యక్తి అధిక వడ్డీ చెల్లించలేదని చెబుతూ వాహనం ఇవ్వకుండా ఇబ్బంది పెట్టాడని ఫిర్యాదు వచ్చిందని, ఈ కేసును లోతుగా పరిశీలించగా మోసగాళ్ల పనేనని గుర్తించామని చెప్పారు. భానుప్రకాశ్, ఆంజనేయులు, రఫీ, వెంకట నాయుడు, రామకృష్ణ సహా మొత్తం 9 మంది కాగా వీరిలో ఏడుగుర్ని గుర్తించామన్నారు. వీరు ఫైనాన్స్‌లో వాహనాలు తీసుకుని, వాటిని ఇతరుల వద్ద తాకట్టు పెట్టడం, అద్దెకు ఇవ్వడం వంటి అక్రమాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు ఈ గ్యాంగ్ నుంచి సుమారు 20 వాహనాలను రికవరీ చేశామని, వాటి నంబర్ ప్లేట్లు మార్చి మళ్లీ అదే వాహనాలను ఇతరులకు తాకట్టు పెట్టడం ద్వారా డబ్బులు వసూలు చేసినట్లు దర్యాప్తులో తేలిందని వెల్లడించారు. ఈ వ్యవహారంలో హైదరాబాద్‌కు చెందిన ప్రకాష్ గౌడ్, మోహన్ అనే ఇద్దరి పాత్ర కూడా ఉందన్నారు. పరారీలో ఉన్న వారిని కూడా త్వరలో అరెస్టు చేస్తామని చెప్పారు. సమావేశంలో డిఎస్‌పి ఎం.హనుమంతరావు, రూరల్ సిఐ సుబ్బారావు, రూరల్ ఎస్సై కిషోర్ పాల్గొన్నారు.

ఫోన్లు వదలండి.. పుస్తకాలు పట్టండి..

ప్రజాశక్తి సత్తెనపల్లి రూరల్

విశ్వ రహస్యాలను తెలుసుకోవడానికి, అంతరిక్ష గుట్టును విప్పడానికి, ప్రముఖుల జీవిత విశేషాలను అర్థం చేసుకోవడానికి, మనం చూడని ప్రదేశాలను అక్షర యాత్రలో వీక్షించడానికి పుస్తక పఠనం ఎంతగానో సహకరిస్తుందని వక్తలు చెప్పారు. ఫోన్లు వదలండి పుస్తకాల పట్టండి అనే కార్యక్రమాన్ని అమరావతి సేవా సమితి ఆధ్వర్యంలో సత్తెనపల్లి వావిలాల పార్కులో ఆదివారం నిర్వహించారు. సమితి అధ్యక్షులు గొల్లపల్లి వీరాంజనేయులు మాట్లాడుతూ పాఠకుల నుండి మంచి స్పందన వస్తోందని, గత వారంతో పోలిస్తే ఈ వారం పాఠకులు పెరిగారని అన్నారు. దాతలు కూడా పుస్తకాలు అందజేయడానికి ఉత్సాహంగా ముందుకు వస్తున్నారని చెప్పారు. మొదటి సెషన్ 100 పుస్తకాలతో నిర్వహించామని, రెండో సెషన్ 300 పుస్తకాలుతో నిర్వహించామని చెప్పారు. 21వ శతాబ్దంలో వృద్ధి చెందుతున్న టెక్నాలజీలో భాగంగా మొబైల్ వినియోగం భారీగా పెరుగుతూ వచ్చిందని, దీని వల్ల పుస్తక పఠనానికి దూరమయ్యే ప్రమాదం లేకపోలేదని చెప్పారు. సోషల్ మీడియా మత్తులో మునిగిపోతున్న నేటి సమాజానికి పుస్తకాన్ని పరిచయం చేయడం, విద్యార్థులకు సాహిత్యాన్ని అందించడం అవసరమేనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో అన్ని కాలేజీల్లో, బహిరంగ ప్రజదేశాల్లోనూ నిర్వహిస్తామని తెలిపారు. పుస్తకాలు ఇవ్వాలనుకుంటే ఫోన్ : 8885239468కు సంప్రదించాలని కోరారు. కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు నాగమల్లేశ్వరరావు, షారోన్ కుమార్, గోపి, ఉత్తేజ్, సాయి, బాబు, పండు పాల్గొన్నారు

28న యుటిఎఫ్ పల్నాడు జిల్లా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - బొల్లాపల్లి

నియోజకవర్గ కేంద్రమైన వినుకొండలో ఈనెల 28న జరిగే యుటిఎఫ్ 4వ జిల్లా కౌన్సిల్ సమావేశాలను జయప్రదం చేయాలని యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.మోహనరావు పిలుపునిచ్చారు. సమావేశాలు నిర్వహించనున్న వినుకొండలోని ద్వారకా నగర్ వేదికను నాయకులు సోమవారం పరిశీలించారు. అనంతరం వినుకొండ ప్రాంతీయ కార్యాలయంలో ప్రాంతీయ శాఖల సమావేశం నిర్వహించి కౌన్సిల్ సమావేశాల నిర్వహణపై చర్చించారు. ఈ సందర్భంగా మోహనరావు మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిన్న చూపు చూస్తున్నాయని, అందులో భాగంగానే కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానాన్ని అమలు చేసే సాకుతో ప్రభుత్వ విద్యారంగాన్ని పూర్తిగా ప్రైవేటీకరిస్తున్నాయని విమర్శించారు. కార్పొరేట్ శక్తులకు కొమ్ముగాస్తూ సంపన్న వర్గాలకే విద్య అందుబాటులో ఉండేలా చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సైతం సంస్కరణల పేరుతో విద్యారంగాన్ని ప్రైవేటీకరిస్తోందని చెప్పారు. పాలకవర్గాలు విద్యారంగ నిర్వహణ బాధ్యతల నుండి క్రమేపి తప్పుకుంటున్నారన్నారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఉద్యోగ, ఉపాధ్యాయుల పక్షపాతిగా ఉంటామని, ఉద్యోగుల అన్ని రకాల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీని విస్మరించిందన్నారు. పిఆర్సీ గడువు ముగిసి రెండున్నరేళ్లవుతున్నా 12వ పిఆర్సీపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు చెల్లించాల్సిన రూ.35 వేల కోట్ల బకాయిలకు గాను రూ.8500 కోట్లు మాత్రమే చెల్లించారని, పెండింగ్ డిఎలను చెల్లించలేదని, ఉపాధ్యాయులకు ఉమ్మడి సర్వీస్ రూల్స్ సమస్యను పరిష్కరించలేదని చెప్పారు. సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపి సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షను నిర్వహించాలనే ఆలోచనను విరమించుకోవాలని, సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ దాఖలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు

జీవన్మరణ సమస్యగా ఉన్న సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం పై పోరాటాన్ని రూపొందించేందుకు డిసెంబర్ 28వ తేదీ వినుకొండలో జిల్లా కౌన్సిల్ సమావేశాలను నిర్వహిస్తున్నామని, ఉపాధ్యాయులు పెద్దఎత్తున హాజరవ్వాలని కోరారు. సమావేశంలో యుటిఎఫ్ నాయకులు జెవిడి నాయక్, ఎం.రవిబాబు, ఎ.నాగేశ్వరావు, జి.విజయసారథి, టి.వెంకటేశ్వర్లు, సుందరరావు, డివి లింగయ్య, సి.హెచ్.తిరుపతిరెడ్డి, బి.రాము నాయక్, వి.నాగేశ్వరావు, ఎం.పోలయ్య, జి.నాగరాజు, ఎం.విజయభాస్కర్, ఐ.రామిరెడ్డి, ఇ.వెంకటరెడ్డి, జి.ప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధి చట్టాన్ని పునరుద్ధరించాలి

వడ్డేశ్వరంలో ఉపాధి హామీ చట్టం బిల్లుల ప్రతులను దహనం చేస్తున్న నాయకులు

ఆత్మకూరు గ్రామంలో

పెదకాకానిలో

పెదనందిపాడులో

పొనుగుపాడులో

ప్రజాశక్తి తాడేపల్లి రూరల్ : గ్రామీణ ప్రాంతాలలో పేదలకు పనులు కల్పించే ఉపాధి హామీ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం కోత విధించకుండా యధావిధిగా ఉపాధి హామీని కొనసాగించాలని, సిపిఎం తాడేపల్లి మండల సీనియర్ నాయకులు జొన్న శివశంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరం గ్రామంలో అమర జీవి కామ్రేడ్ కేవీ పూర్ణచంద్రరావు విగ్రహం వద్ద సిపిఎం ఆధ్వర్యంలో నాయకులు నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. సిపిఎం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి శివ శంకరరావు మాట్లాడుతూ 2006 యూపీఏ ప్రభుత్వ భాగస్వామ్యంతో వామపక్ష పార్టీలు పేదలకు ఉపాధులు కల్పించాలని ఉద్దేశంతో ఉపాధి హామీ చట్టాన్ని అమలు చేసేందుకు పోరాటం చేశారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వన అధికారంలోకి వచ్చిన తరువాత 2015 నుండి ఉపాధి హామీ చట్టానికి తూట్లు పొడిచే విధంగా, పేదల పనులకు గండి కొట్టే విధంగా నిధులకు కోత విధిస్తున్నారని ఆయన విమర్శించారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని వికసిత్ భారత్ ఆవాస్ రోజ్ గార్ గ్రామీణ అవజీక పథకం పేరుతో బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టడం పేదల పొట్ట కొట్టడమే అవుతుందని ఆయన దుయ్యబట్టారు. ఈ ఉపాధి హామీ పథకానికి గతంలో 90 శాతం నిధులు కేటాయించే కేంద్ర ప్రభుత్వం 60 శాతం నిధులు మాత్రమే కేటాయించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. గ్రామీణ పేదలకు ఉపాధులు కల్పించకుండా , ఉపాధి హామీ చట్టంలో మార్పులు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని, వామపక్ష పార్టీలు కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను పూర్తిగా వ్యతిరేకిస్తున్నాయని ఆయన అన్నారు. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని యధావిధిగా అమలుపరచాలని, ఉపాధి హామీ పథకానికి నిధులు కోతలు విధించకుండా బడ్జెట్లో కేటాయించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. అనంతరం ఉపాధి హామీ బిల్లుల ప్రతులను నాయకులు దహనం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో సిపిఎం పార్టీ తాడేపల్లి మండల సీనియర్ నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం వడ్డేశ్వరం గ్రామ కార్యదర్శి గుడిసె శ్రీనివాసరావు, సిపిఎం గ్రామ సీనియర్ నాయకులు వడ్డేశ్వరం భిక్షాలు, చొప్పర వెంకటేశ్వరరావు, ఎస్ కే నన్నే, సాయి, కే రాజేష్, ముస్తఫా, కరిముల్లా, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : మహాత్మగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా వామపక్ష పార్టీల పిలుపు మేరకు ఆత్మకూరు గ్రామంలో సిపిఎం సిపిఐ ఆధ్వర్యంలో గ్రామ సెంటర్లో నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా వామపక్షాల మంగళగిరి మండల నాయకులు వుద్దంటి దుర్గారావు జాలాది జానుబాబు కాబోతు ఈశ్వరరావు మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు ముసలి పకీరయ్య, జాలాది విజేందర్రావు, వల్లభాపురపు సాంబశివరావు, గడ్డం అజయ్ కుమార్, వెంగళ ఏడుకొండలు బిట్రా రాంబాబు ఆనందం బాబ్జి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు : మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పాత చట్టాన్ని కొనసాగించాలని కోరుతూ, సి.పి.ఎం. పార్టీ పెదనందిపాడు మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .వామపక్ష పార్టీల పిలుపుమేరకు ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని కోరుతూ పెదనందిపాడు పాత బస్టాండ్ సెంటర్లో సి.పి.ఎం ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు జంపని రామారావు ,ముద్దన వెంకటేశ్వర్లు ,షేక్ షమీ , అన్నలదాసు ఆశీర్వాదం,నల్లమోతు రాజేంద్ర పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం : ఫిరంగిపురం మండలంలోని పొనుగుపాడు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో ప్రతులను దహనం చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కే కోటేశ్వరరావు, మరియు కే రమేష్, ఎన్ మస్తాన్, కోటేశ్వరరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి పథకం పేరు మార్చటం హేయమైన చర్యాని సిపిఎం మండల పార్టీ అధ్యక్షుడు నన్నపనేని శివాజీ అన్నారు. మండల కేంద్రమైన పెదకాకానిలోని ప్రధాన కూడలిలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు పొన్నూరు నియోజకవర్గ సిపిఐ కార్యదర్శి పుప్పాల సత్యనారాయణ (బుజ్జి) సిపిఐ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి కేతినేని అగస్టిన్ కోసం నాగిరెడ్డి షేక్ బాసిదు బొట్టు శ్రీనివాసరావు రామిశెట్టి శ్రీనివాసరావు కోటిపల్లి సత్యనారాయణ బొట్టు శ్రీనివాసరావు రామిశెట్టి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా గత 20 ఏళ్లుగా వ్యవసాయ కూలీలు, చేతి వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని, ఈ పథకం వారికి చట్టబద్ధమైన హక్కుగా కొనసాగుతోందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి చిన్ని తిరుపతయ్య తెలిపారు. మంగళగిరి పట్టణంలోని మహాత్మా గాంధీ చౌక్ వద్ద ధర్నా కార్యక్రమం నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ విగ్రహానికి సిపిఐ పట్టణ కార్యదర్శి పూల మాలలు వేసి నివాళులర్పించారు.

ప్రజాశక్తి - ప్రత్తిపాడు : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం బదులుగా కొత్త బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని ప్రతిపాదిత బిల్లు ఉపాధి హామీ చట్టం స్వభావాన్ని పూర్తిగా మార్చిందని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి మేడా హనుమంతరావు తెలిపారు స్థానిక ప్రత్తిపాడు అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ సహాయ కార్యదర్శి సోమేపల్లి వీరాంజనేయులు మండల కార్యదర్శి మామిడి అంకమ్మరావు కార్యవర్గ సభ్యులు మేడా తాతారావు తదితరులు పాల్గొన్నారు.

రాజధాని గ్రామాల్లో సమస్యలను పరిష్కరించాలి : సిపిఎం

ప్రజాక్తి - మంగళగిరి రూరల్

రాజధానిలో పేదలు ఎదుర్కొంటున్న ఉపాధి సమస్య, వివిధ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం, అధికారులు ప్రణాళికా బద్ధంగా కృషి చేయాలని సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి వై నేతాజీ తెలిపారు. సోమవారం మండలంలోని బేతపూడి, బాపూజి నగర్‌లలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవితో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు పలు సమస్యలను నాయకులకు తెలిపారు. నేతాజీ మాట్లాడుతు రాజధాని అభివృద్ధి పనుల్లో స్థానికులకు ఉపాధి కల్పించే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు తెలిపారని చెప్పారు. మగవారికి కూడా పనులేమీ లేకపోవడంతో కుటుంబాన్ని నెట్టుకు రావడం కష్టమైపోతుందని , నర్సరీలు ఏర్పాటు, ఇతర ఉపాధి పనులు కల్పించి తమ జీవన స్థితిగతులను మెరుగుపరచాలని కోరుతున్నారని అన్నారు.రోడ్డు కిరువైపులా ఉన్న విద్యుత్ స్థబాలను ఒకవైపునకు మార్చాలని, దీనివల్ల మొక్కలు పెంచడానికి వీలు అవుతుం దని, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి పైపులైను చివరి ఇళ్ల వరకు పొడిగించాలని తదితర సమస్యలు తమ దృష్టికి తీసుకువచ్చారని నాయకులు తెలిపారు. కళాశాలల విద్యార్థులు ప్రభుత్వం ఫీజు రీయంబర్స్మెంట్ ఇంకా చెల్లించక పోవడంతో కళాశాల యాజమాన్యాల నుంచి ఫీజులు చెల్లించాలని ఒత్తిడి వస్తుందని రియంబర్స్మెంట్‌ను వెంటనే చెల్లించాలని కోరినట్లుగా తెలిపారు. మహిళలకు టైలరింగ్, బ్యూటీషియన్, కంప్యూటర్ ట్రైనింగులు ఇస్తామని చెప్పిన అది ఇప్పటివరకు ఇవ్వడం లేదని ట్రైనింగ్స్ ఇచ్చి తమ కుటుంబాల పోషణకు సహకారం అందించాలని మహిళలు కోరారని అన్నారు. తమ దగ్గర ఉన్న ట్రాక్టర్లను రాజధాని అభివృద్ధి పనుల్లో ఉపయోగించుకొని తమకు జీవనోపాధి కల్పించాలని ట్రాక్టర్ల యజమానులు కోరుతున్నట్లుగా చెప్పారు. రోడ్డు విస్తరణ పేరుతో 30 కుటుంబాలను కాళీ చేయమని చెబుతున్నారని ఇల్లు ఖాళీ చేస్తే నష్టపరిహారం చెల్లిస్తామని చెబుతున్నప్పటికీ ఎంత నష్టపరిహారం ఇస్తారనేది స్పష్టత లేదని టిడ్కో ఇళ్లు ఇస్తామని చెబుతున్నారని అవి తమకు ఇష్టం లేదని, రెండు సెంట్లు స్థలము ఇచ్చి మౌలిక సదుపాయాలు కల్పించి తమకు ఇల్లు కట్టించి ఇవ్వాలని ఇళ్ల తొలగింపుకు మార్కింగ్ ఇచ్చిన బాధితులు కోరుతున్నారని తెలిపారు. సమస్యలపై సిపిఎం త్వరలో కార్యాచరణ చేపడుతుందని వై నేతాజీ ఎం రవి తెలిపారు.

స్థానికుల నుండి వివరాలు తెలుసుకుంటున్న వై నేతాజీ, ఎం రవి

ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నేడు డ్రగ్ వ్యతిరేక ర్యాలీ

ప్రజాశక్తి - గుంటూరు : డ్రగ్స్ నివారణపై అవగాహన కల్పించేందుకు మంగళవారం గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే నసీర్, ఈగల్ సెల్ ఐజీ రవికృష్ణ, ఐజీ సర్వశ్రేష్ఠ త్రిపాఠి, ఎస్పీ వకుల్ జిందాల్, టీడీపీ సీనియర్ నాయకులు వర్ల రామయ్య, ఇతర జిల్లా ఉన్నతాధికారులు హాజరు కానున్నారు. గాంధీ పార్కు సెంటర్ నుంచి బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ ఐలాండ్ వరకు సాగే ర్యాలీలో యువత భారీ సంఖ్యలో హాజరు కావాలని ఎమ్మెల్యే కోరారు.

పన్ను వసూళ్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరపాలక సంస్థకు బకాయి ఉన్న పన్ను వసూళ్లకు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, మొండి బకాయిదారుల ఇళు, కమర్షియల్ సంస్థలకు ట్యాప్, డ్రైనేజి కనెక్షన్‌లు తొలగించాలని రెవెన్యూ ఇన్స్పెక్టర్లు, అధికారులకు నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో రెవెన్యూ విభాగ సమీక్షా సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కమిషనర్ సచివాలయాల వారీగా ఉన్న అసెస్మెంట్లు, బకాయిలు, రోజువారీ వసూళ్లు చేయాల్సిన లక్ష్యంపై సమీక్షించారు. పన్ను వసూళ్లలో పురోగతి లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోజువారీ నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా చేయాల్సిన పన్ను వసూళ్లలో జీరో శాతంతో ఉన్న అడ్మిన్ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని అదనపు కమిషనర్‌ని ఆదేశించారు. అలాగే విభాగాదిపతులకు పన్ను వసూళ్ల పర్యవేక్షణ విధులు కేటాయించాలన్నారు. ఇప్పటికే రెండో అర్ధసంవత్సరం వచ్చినప్పటికీ ఆస్తి, ఖాళీ స్థల, త్రాగునీటి, మీటర్ల చార్జీలు వసూళ్లలో అలసత్వం వీడకుంటే ఎలాగని ప్రశ్నించారు. బకాయిదారులకు పన్ను చెల్లింపుపై నోటీసులు ఇవ్వడం, స్పందించకుంటే ట్యాప్, డ్రైనేజి కనెక్షన్ లు డిస్ కనెక్షన్ చేయడం, రెడ్ నోటీసులు ఇచ్చి తదుపరి ఆస్తులు జప్తు చేయడం వంటి చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పన్ను వసూళ్లపై డిప్యూటీ కమిషనర్లు మరింతగా క్షేత్ర స్థాయిలో పాల్గొనాలని, అధిక మొత్తం బకాయిదారులను నేరుగా కలవాలని ఆదేశించారు. పన్ను వసూళ్ల రోజువారీ నివేదిక ప్రతి రోజు సాయంత్రం తమకి అందించాలని ఆదేశించారు.సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్ సిహెచ్.శ్రీనివాస్, రెవెన్యూ అధికారులు రవికిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూముల్లో ఇళ్లేసుకున్న వారికి పట్టాలివ్వాలి

ప్రజాశక్తి- తాడేపల్లి

రాజధానిలో ఇళ్ల స్థలాలు లేని పేదలకు రెండు సెంట్లు ఇళ్ల స్థలం ఇచ్చి, ఐదు లక్షల రూపాయలు ఇల్లు నిర్మించుకునేందుకు ఇవ్వాలని సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి కోరారు.ఈ మేరకు ఉండవల్లి సచివాలయ కార్యదర్శి కి ఇళ్ల స్థలాలు కావలసిన వారి సంతకాలతో కూడిన అర్జీ నీ సోమవారం నాడు అందజేశారు. అధికారులు, ప్రభుత్వం టిట్ కో ఇల్లు ఇస్తామని చెబుతుందని, ఇళ్ల స్థలాల లబ్ధిదారులు రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇల్లు కట్టుకునేందుకు రూ. 5 లక్షల ఇవ్వాలని కోరుతున్నారని అన్నారు. ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ వేలాదిమంది అక్టోబర్ 17న మంగళగిరి ఎంటీఎంసీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించి మున్సిపల్ అధికారులకు అర్జీలు అందజేశారని,ఇప్పటివరకు అధికారులు ఇళ్ల స్థలాల కొరకు పేదలు ఇచ్చిన అర్జీలను పరిశీలించలేదని,వెంటనే ఇళ్ల స్థలాల కొరకు పెట్టిన అర్జీలను పరిశీలించి లబ్ధిదారుల లిస్టును ప్రకటించాలని రవి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఈమని రామారావు, సైకం వెంకటనారాయణ, ఆర్వి రాఘవయ్య,బి కోటేశ్వరరావు, పి గాంధీ, కంచర్ల శేషయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి- తాడేపల్లి : పట్టణంలో అర్హులైన వారందరికీ రెండు సెంట్లు ఇంటి స్థలం ఇవ్వటంతో పాటు అర్హులైన వారి జాబితా అధికారులు ప్రకటించాలని సిపిఎం డిమాండ్ చేసింది. అ మేరకు సోమవారం కృష్ణుడు గుడి వద్ద గల 6 నెంబర్ సచివాలయం, ఒకటో వార్డు అంబేద్కర్ విగ్రహం వద్ద గల శశివాలయాల్లో వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా పట్టణ కమిటీ సభ్యులు డివి భాస్కర్ రెడ్డి, దర్శన విజయబాబు మాట్లాడుతూ మంత్రి నారా లోకేష్ ఎన్నికలకు ముందు ప్రకటించిన వాగ్దానం మేరకు పట్టణంలో అర్హులైన వారికి 2 సెంట్లు ఇంటి స్థలం మంజూరు చేయాలని కోరారు. కార్యక్రమంలో డి దేవకుమార్, కే లక్ష్మయ్య, లీలమ్మ, గోపమ్మ, ఎస్కే సుభాని తదితరులు పాల్గొన్నారు.

నిఖిల్‌రెడ్డిని అభినందిస్తున్న నాగోతు ప్రకాష్‌రావు, సబిత

రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ పోటీలలో విద్యార్థి ప్రతిభ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రం కర్నూలు జిల్లా క్రీడా ప్రాంగణంలో ఈనెల 19, 20, 21, తేదీలలోజరిగిన 44వ రాష్ట్రస్థాయి షఉటింగ్ బాల్ బాల, బాలికల పోటీలు జరిగాయి. ఈ పోటీలకు 17 జిల్లాల బాల బాలికలు పాల్గొన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లా టీం నెల్లూరు జిల్లా పై 2-0 తేడాతో విజయం సాధించి మొదటి స్థానాన్ని సాధించింది. నరసరావుపేట మండలంలోని కేసనపల్లి గ్రామంలోని ఇంటర్నేషనల్ ఢిల్లీ పబ్లిక్‌స్కూల్ విద్యార్థి ఎన్.నిఖిల్ రెడ్డి బాలుర విభాగంలో జట్టు మొదటి స్థానం సాధించడానికి ఎంతో కృషి చేశాడు. స్కూల్‌లో జరిగిన అభినందన కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ డాక్టర్ నాగోతు ప్రకాష్ రావు, డైరెక్టర్ సబిత నిఖిల్‌రెడ్డిని అభినందించారు. స్కూల్ ప్రిన్సిపాల్ రేఖ పులేకర్, పిడిలు సురేంద్ర, షరీఫ్, శ్రీకాంత్, శంకర్, కస్తూరి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

50 కుటుంబాలకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి-సత్తెనపల్లి

సత్తెనపల్లి పట్టణం ఉషోదయ కళాపరిషత్ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది పిన్నమనేని పాములయ్య తల్లిదండ్రులు జ్ఞాపకార్థం మండలంలోని గుడిపూడి గ్రామం ఎస్టీ కాలనీలోని ఆయన నివాసం వద్ద సిపిఎం సత్తెనపల్లి పట్టణ, రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో 50 మంది పేద కుటుంబాల వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభకు అధ్యక్షత వహించిన పాములయ్య మాట్లాడుతూ ఆయన తండ్రి పిన్నమనేని సత్యనారాయణ మరణించి 30, తల్లి సీతారావమ్మ 18సంవత్సరాలు అయిన సందర్భంగా వారి జ్ఞాపకార్థం పేదలకు సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆయన తెలిపారు. పాములయ్య తండ్రి అభ్యుదయ వాదిగా ఉత్తమ ఉపాధ్యాయునిగా ఖ్యాతి పొందారని అన్నారు. ఆయన తల్లి గృహిణిగా తమను ప్రయోజకులను చేసి ఆప్యాయతలను పంచారని అన్నారు. వారి స్ఫూర్తితో పేదలు నివసించే ఎస్టీ కాలనీలో మౌలిక సదుపాయాలు రోడ్లు, డ్రైనేజీ, అంగన్వాడి కేంద్రం, ఆసుపత్రి వంటి సౌకర్యాల కల్పనకు సిపిఎం ఆధ్వర్యంలో కృషి చేస్తామని తెలిపారు. సిపిఎం మండల కార్యదర్శి పెండ్యాల మహేష్, ముప్పాళ్ళ మండలం నాయకులు జి.రజినీ మాట్లాడుతూ సిపిఎం పేదలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందని అన్నారు. అనంతరం కాలనీలో బ్రెయిన్ క్యాన్సర్ వచ్చిన బాలుడికి ఆర్థిక సాయం చేశారు. కార్యక్రమంలో న్యాయవాదులు రవి కిషోర్, సాగర్, సామాజిక సేవా కార్యకర్తలు రాయుడు రవి, ఆదామ్ షఫీ, పిన్నమనేని భాను ప్రకాష్, సామ్యేలు, బద్దుల హనుమంతరావు, షేక్ కాలేషా వలి (మునగపాడు) పాల్గొన్నారు.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ భవనం పునఃప్రారంభం

రెడ్ క్రాస్ సేవలకు అన్ని విధాలా సహకారం : కలెక్టర్ కృతికా శుక్లా

రెడ్‌క్రాస్ సొసైటీ భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతిక శుక్లా

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా శాఖ ఆధునీకరించిన భవనం, జనరిక్ మెడికల్ షాపును సోమవారం జిల్లా కలెక్టర్, రెడ్ క్రాస్ జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కృతికా శుక్లా ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్యవర్గం ఏర్పడిన తక్కువ కాలంలో రెడ్ క్రాస్ భవనాన్ని ఆధునీకరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. తాను కాకినాడ జిల్లా కలెక్టర్‌గా పని చేసిన కాలంలో కాకినాడ రెడ్‌క్రాస్‌లో తలసేమియా ట్రాన్స్యూజన్ సెంటర్, కార్నియా కలెక్షన్ సెంటర్, జనరిక్ మెడికల్ షాప్, స్త్రీలకు ఉపాధి కల్పన వంటి సేవలకు గవర్నర్ నుండి రెండుసార్లు అవార్డు అందుకున్నానన్నారు. పల్నాడు జిల్లాలో కూడా రెడ్ క్రాస్ సొసైటీని బలోపేతం చేసి సమర్థవంతంగా సేవలు అందిస్తూ విస్తృతపరచాలపీ. సిఎస్ఆర్ నిధులు అవకాశం మేరకు కేటాయిస్తామన్నారు. కళాశాలల్లో, పాఠశాలల్లో జూనియర్ రెడ్‌క్రాస్, యూత్ రెడ్‌క్రాస్ స్థాపించి పిల్లలకు చిన్న వయసులోనే సేవాదృక్పథం అలవాటు చేయాలని సూచించారు. జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ ఎం ఆర్ శేషగిరి రావు మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటీ పల్నాడు జిల్లా ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టామన్నారు. 2026లో తలసేమియా ట్రాన్స్‌ఫ్యూజన్, కార్నియా కలెక్షన్ సెంటర్, మీ ఇంటికి మీ డాక్టర్ అనే కార్యక్రమాలను చేపట్ట బోతు న్నామని రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందించాలని కలెక్టర్‌ను కోరారు. కార్యక్రమంలో ఆర్డీఓ కె మధులత, వైస్ చైర్మన్ గుప్తా, ట్రెజ రర్ డాక్టర్ నంద్యాల రామప్రసాద్ రెడ్డి, మేనేజింగ్ కమిటీ మెంబర్స్ డాక్టర్ కె.జగన్మోహన్‌రెడ్డి, డాక్టర్ రామ్‌ప్రసాద్, డాక్టర్ సృజనా, బి.మురళి, లైఫ్‌మెంబర్స్, యూత్‌రెడ్‌క్రాస్ జూనియర్ రెడ్‌క్రాస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న సాంబయ్య

ఘనంగా జాతీయ గణిత దినోత్సవం

ప్రజాశక్తి-దాచేపల్లి

దాచేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జాతీయ గణిత దినోత్సవం, గణిత పితామహుడు రామానుజన్ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించారు. రామానుజన్ చిత్రపటానికి పాఠశాల హెచ్‌యం ఎన్.సాంబయ్య పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన విద్యార్థుల గణిత వర్కింగ్ మోడల్స్ ప్రదర్శన ఆకట్టుకొంది. కార్యాక్రమంలో గణిత ఉపాధ్యాయులు యు.శివారెడ్డి, షేక్, మస్తాన్‌వలి, సుబ్బరావమ్మ, రజాక్, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ల

జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా మండలంలోని మాదల గ్రామంలో బిసి గురుకుల బాలికల పాఠశాలలో హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీలకు ప్రతిభ పరీక్షలు నిర్వహించి బహుమతులు, సర్టిఫికెట్లు అంద జేశారు. ఎస్ఐ పి.అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ గణిత మాంత్రికుడు విశ్వవిఖ్యాత గణిత మేధావులు మెచ్చిన భారతీయ గణిత కోహినూరు వజ్రం రామానుజన్ అనీ శాస్త్ర, సాంకేతిక రంగాలలో ఫార్ములాలు, సూత్రాలు, సిద్ధాం తాలు ఆచరణలో ఉన్నాయని అది ఆయన గొప్పతనమే నన్నారు. ఎంఇఓ శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ రామానుజన్ సృష్టించిన ఫార్ములాకు నిరూపణ చేపట్టాలంటే ఓ గొప్ప గణిత శాస్త్రవేత్త జీవితం సరిపో దని అన్నారు. ప్రిన్సిపల్ లక్ష్మి సునీత,హెల్ప్ ఫౌండేషన్ అధ్యక్షులు కె.బుల్లి బాబు, ఉపాధ్యాయులు రత్నప్రభ, ఉమామహేశ్వరి, రాజారెడ్డి, పిఈటి అనూష పాల్గొన్నారు.

ముప్పాళ్ల : సర్టిఫికెట్లు అందుకున్న బిసి గురుకుల బాలికలు

ప్రజాశక్తి - వినుకొండ

శావల్యాపురంలోని శ్రీరామ పబ్లిక్ స్కూల్లో జాతీయ గణిత దినోత్సవ వేడుకలు నిర్వహించారు. పాఠశాల స్థాయిలో గణిత ప్రతిభా పరీక్షలు, క్విజ్ పోటీలు, గణిత విజ్ఞాన ప్రదర్శన నిర్వహించారు. గణిత విజ్ఞాన ప్రదర్శనను సవల్యపురం తాసిల్దారు అర్జున్ నాయక్ ప్రారంభించారు. వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు తహశీల్దారు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో తహశీల్దారు అర్జున్ నాయక్ మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే గణితం అంటే భయాన్ని పోగొట్టే విధంగా విద్యాబోధన ఉండాలని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సుబ్బారావు, పాఠశాల కరస్పాండెంట్ కెవిఆర్ మోహన్ చంద్, ప్రిన్సిపల్ కే.రత్నకుమారి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - రెంటచింతల

శ్రీనివాస రామానుజన్ గణిత శాస్త్రంలో చేసిన పరిశోధనలు అపారం, అమోఘం అశ్రీష, గణిత శాస్త్రం లేకుండా ఏ రంగం ముందంజ వేయలేదని, కాబట్టి విద్యార్థులు చక్కని ఆసక్తితో నేర్చుకోవాలని ఎంఈవో 2 శివ నాగేశ్వరరావు కోరారు. సోమవారం గణితదినోత్సవాన్ని పలు పాఠశాలల్లో నిర్వహించారు. తొలుత రామానుజన్ చిత్రపటానికి పూలమాలలు వేసి గణిత మేధావి పేర్కొన్నారు. మంచికల్లు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, రెంటచింతల గిరిజన సంక్షేమ గురుకులంలో, తుమ కోట జిల్లా పరిషత్ పాఠశాలల్లో గణితదినోత్సవ వేడుకలు జరిపారు. విద్యార్థులచే తయారు చేసిన గణిత నమూనాలు బాగా ఆకట్టుకున్నాయి. మ్యాథ్స్ క్విజ్ పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, సింహాద్రి మోహన్, సిలార్ అహ్మద్ పి.బుజ్జిబాబు, డి. నాగభారతి, జేవీకెఎస్.ప్రసాద్, శేష సాయి, తోట వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

షేక్‌జాన్ సైదాకు సన్మానం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

లోక్ సభ నియోజకవర్గాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శుల ఎంపికలో అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మంత్రి లోకేశ్ ప్రాంతీయ సమీకరణలు, సామాజిక వర్గాల్లో సమతూకం పాటించారని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. నరసరావుపేట పార్లమెంట్ అధ్యక్షులుగా నియమితులైన షేక్‌జాన్ సైదా సోమవారం పుల్లారావును స్థానిక పండరీపురంలోని క్యాంపు కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసిన నూతన నాయకుల్ని సత్కరించారు. నియోజక వర్గ పార్టీశ్రేణుల్ని వారికి పరిచయం చేశారు. ప్రత్తిపాటి మాట్లాడుతూ సోషల్ ఇంజనీరింగ్‌కు ప్రాధాన్యత ఇచ్చారన్నారు. రాష్ట్రంలో లోక్ సభ అధ్యక్షుడిగా ఎన్నికైన ఒకే ఒక మైనారిటీ నాయకుడు జాన్‌సైదా అన్నారు. ప్రధాన కార్యదర్శిగా రాజకీయ నేపథ్యమున్న సీనియర్ నాయకుడు నల్లపాటి రాముని నియమించడం పార్టీ బలోపేతానికి దోహదం చేస్తుం దన్నారు. జాన్ సైదా మాట్లాడుతూ నా ఎంపికకు కారకులైన ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ సమన్వయ కర్త నెల్లూరి సదాశివరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ షేక్ టీడీ పీ కరీముల్లా, మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, పట్టణ అధ్యక్షు లు పఠాన్ సమాధ్ ఖాన్, మండల అధ్యక్షులు జవ్వాజి మధన్ మోహన్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ తేళ్ల సుబ్బారా వు, టీడీపీ నాయకులు, పెదకూరపాడు నియోజకవర్గం టీడీ పీ నాయకులు పాల్గొన్నారు.

సర్వేయర్ శ్రీనివాసరావు సన్మానిస్తున్న తహశీల్దార్

మాచర్ల మండల సర్వేయర్‌గా శ్రీనివాసరావు

ప్రజాశక్తి - మాచర్ల రూరల్

మాచర్ల మండల సర్వేయర్‌గా సిహెచ్ శ్రీనివాసరావు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును తహశీల్దార్ కిరణ్‌కుమార్ శాలువాతో సత్కరించారు. గతంలో అచ్చంపేట మండల సర్వేయర్‌గా పనిచేసిన శ్రీనివాసరావు మాచర్లకు బదిలీపై వచ్చారు. కార్యక్రమంలో ఆర్ఐ అనిల్ కుమార్, వీఆర్వో నాగేశ్వరరావు పాల్గొన్నారు.

డ్రగ్స్‌పై ర్యాలీ

ప్రజాశక్తి - నాదెండ్ల

కాకినాడ జేఎన్టీయూ కళాశాల సౌజన్యంతో జొన్నలగడ్డ లోని తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ క్యాంపు ఆధ్వర్యంలో విద్యార్థులు సోమవారం సాతులూరు గ్రామంలో డ్రగ్స్ వద్దు అనే దానిపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు అనంతరం ర్యాలీ నిర్వహించారు. డ్రగ్స్ వద్దు జీవితం ముద్దు, మాదకదవ్యాలకు దూరంగా ఉండండి మత్తు పదార్థాలకు దూరంగా ఉండండి మత్తు పదార్థాలను నిషేధించండి అనే నినాదాలతో ప్లకార్డులు చేతబూని నినదించారు. కార్యక్రమంలో కళాశాల ప్రధానోపాధ్యాయులు వైవి నారాయణ ఎన్ఎస్ఎస్ క్యాంపు నిర్వహణ హనుమంతరావు క్రాంతి కుమార్ శ్రీకాంత్ జడ్పీహెచ్ఎస్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు వెంకట్రావు పంచాయతీ కార్యదర్శి రాఘవయ్య పాల్గొన్నారు.

స్వరూపరాణిని సన్మానిస్తున్న ఎండోమెంట్ సిబ్బంది

ఫిబ్రవరి15న శివరాత్రికి ఏర్పాట్లు

ప్రజాశక్తి - రెంటచింతల

కృష్ణానది ఒడ్డున ఉన్న సత్రశాలలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీగంగా భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో ఫిబ్రవరి 15న నిర్వహించబోయే మహా శివరాత్రిని నిర్వహించడానికి పకడ్బందీగా అందరి సహకారంతో ఏర్పాట్లు చేద్దామని ఎంపీ డీవో ఎస్.స్వరూపరాణి అన్నారు. సోమవారం ఎండోమెంట్ ఈవో గాదే రామిరెడ్డి, రాష్ట్ర అర్చక సంఘ నేతలు గొట్టిపాళ్ల కష్ణమాచార్యులు, రమణాచార్యులు నేతృత్వంలో వివిధ దేవా లయాల స్థితిగతులును గురించి ఆమెకు వివరించారు. త్వరలో వివిధ శాఖలకు చెందిన సిబ్బందితో సమావేశం నిర్వహించి ఏర్పాట్లపై చర్చిద్దామని అన్నారు. అనంతరం ఎంపీ డీవోను సత్కరించారు. కార్యక్రమంలో పీహెచ్సీ మాజీ చైర్మన్ బి.రామకష్ణ, ఏచూరి సాంబశివరావు, కొండలు పాల్గొన్నారు.

పేదలకు అండగా సిఎంఆర్ఎఫ్

ప్రజాశక్తి - పెదకూరపాడు

నియోజకవర్గంలో ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా పేదలకు చేయూతనందిస్తూ ప్రభు త్వం అండగా నిలుస్తుందని పెదకూరపాడు ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ అన్నారు. సోమవారం నియోజకవర్గ క్యాంపు కార్యాలయంలో సిఎంఆర్ఎఫ్ చెక్కులను బాధితులకు ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి కుటుంబం కష్టకాలంలో ప్రభుత్వం అండగా నిలవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహాయ నిధిని అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరి బ్రహ్మయ్య, ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

వినుకొండ : పేదల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసాగా నిలుస్తుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు, ఎంపీ లావు శ్రీకష్ణదేవరాయలు అన్నారు. చీఫ్ విప్ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను అందజేశారు. ప్రజా ప్రతినిధులు, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

కేక్ కట్ చేస్తున్న వైఎస్ఆర్‌సిపి నాయకులు

పలు ప్రాంతాల్లో జగన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి- తాడేపల్లి

మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు సోమవారం తాడేపల్లి పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లి పట్టణం డోలాస్ నగర్‌లోని 9వ వార్డు అధ్యక్షులు నేలపట్ల ఆనంద్, 10వ వార్డు ప్రభువు నగర్‌లోని తాడేపల్లి పట్టణ ఉపాధ్యక్షులు వేల్పుల ఎలీషా, 2వ వార్డు రాజరాజేశ్వరి నగర్ లోని పార్టీ సీనియర్ నాయకులు జెక్కిరెడ్డి కళఅష్ణారెడ్డి, నులకపేటలోని 13వ వార్డు అధ్యక్షులు షేక్ నజీర్ మరియు రాష్ట్ర మైనార్టీ విభాగ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ గోరే బాబు,నులకపేట ఇండస్ట్రియల్ కాలనీలోని పార్టీ నాయకులు జోజప్ప, 3వ వార్డు ఆర్.సి.యం చర్చి నందు పట్టణ కార్యవర్గ సభ్యులు ఇసుకపల్లి అనిల్, బడుగు కవిత, ఇసుకపల్లి కుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలకు ముఖ్యఅతిథిగా తాడేపల్లి పట్టణ అధ్యక్షులు, పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు బుర్రముక్కు వేణుగోపాలసోమి రెడ్డి హాజరై మాట్లాడారు.

పెనుమాకలో షటిల్ టోర్నమెంట్

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినోత్సవ సందర్భంగా సోమవారం పెనుమకలో షటిల్ టోర్నమెంట్‌ను పొన్నూరు నియోజకవర్గ పరిశీలకులు, వైసీపీ తాడేపల్లి పట్టణ అధ్యక్షులు బుర్ర ముక్కు వేణుగోపాల సోమిరెడ్డి, రాష్ట్ర మున్సిపల్ వింగ్ వైస్ ప్రెసిడెంట్ మున్నంగి వివేకానంద రెడ్డి. తాడేపల్లి మండల అధ్యక్షులు ఎ.నాగయ్య, కళ్ళం రాజా, సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి మేక వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథులు గా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమం పెనుమాక గ్రామ అధ్యక్షులు మేకా. వెంకట శివారెడ్డి, తాడేపల్లి మండల ఉపాధ్యక్షులు దామెష్ రెడ్డి, పెనుమాక గ్రామ ఉపాధ్యక్షులు అంజిరెడ్డి, ఇతర వైసీపీ పార్టీ నేతలు ఆధ్వర్యంలో నిర్వహించారు.

అవగాహన కల్పిస్తున్న సిఐ నారాయణ స్వామి

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - పెదకాకాని

యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సిఐ టి.పి.నారాయస్వామి తెలిపారు. మండల పరిధిలోని నంబూరు గ్రామంలో గల జిల్లా పరిషత్ హైస్కూల్లో సోమవారం మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా సంకల్ప కార్యక్రమం నిర్వహించారు. నారాయణస్వామి మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, విద్యలో చక్కగా రానించి తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్.తిరుపతిరావు, ఉపాధ్యాయులు కె.రంగారావు, జి.వెంకటరెడ్డి, జడ్.వెంకయ్య, జి.అనిత, ఆర్.జ్యోతి,డిసిహెచ్ శ్రీనివాస్, టి.సహదేవరెడ్డి,యు.అప్పలరాజు,ఎస్.వెంకటరెడ్డి, ఎఎస్ఐ డి.రామకృష్ణ, పాఠశాల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

గుంటూరు జిల్లా కబడ్డీ జట్టుకు జితేంద్ర

ప్రజాశక్తి - తాడేపల్లి

గుంటూరు జెకెసి కాలేజీలో నిర్వహించిన 72వ గుంటూరు జిల్లా సీనియర్ బాలుర కబడ్డీ పోటీల్లో గుంటూరు జిల్లా, తాడేపల్లి మండలం పరిధిలోని గుడ్ న్యూస్ ఇంగ్లిష్ మీడియం స్కూల్లో 9 తరగతి చదువుతున్న ఎం.జితేంద్ర జిల్లా జట్టుకు ఎంపికయ్యాడు. ఎంపికైన జితేంద్ర ఈ నెల 26వ తేదీ నుంచి కర్నూలు జిల్లాలో జరగనున్న కబడ్డీ పోటీల్లో గుంటూరు జిల్లాకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ సందర్భంగా గుడ్ న్యూస్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ మరియు ప్రిన్సిపాల్ రెవ. ఫాదర్ జె. ఆరోగ్యదాన్, స్కూల్ అడ్మినిస్ట్రేటర్ రెవ. ఫాదర్ సుగంధన్, క్యాంపస్ ఇన్‌చార్జ్ రెవ. ఫాదర్ షాదర్ సెబాస్టియన్, పీడీ కె. అజయ్ కుమార్, పీటీ డి.సురేష్ ఎంపికైన విద్యార్థిని అభినందించారు.

ఎం బుక్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

మోకాళ్లపై నిలబడి నిరసన తెలియజేస్తున్న ఎం బుక్ కార్మికులు

తాడేపల్లి ఎం బుక్ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.ఎస్.చెంగయ్య అన్నారు. తాడేపల్లి ఎం బుక్ కార్మికులకు నైట్ డ్యూటీ కొనసాగించాలని డిమాండ్ చేస్తూ ఏపీ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంగళగిరి తాడేపల్లి కార్పొరేషన్ కమిటీ ఆధ్వర్యంలో చేస్తున్న నిరసన దీక్ష సోమవారం నాటికి నాలుగు రోజు చేరింది. మోకాళ్లపై నిలబడి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చెంగయ్య గత నాలుగు సంవత్సరాల క్రితం ఎం బుక్ కార్మికులను కార్పొరేషన్ అధికారులు తీసుకోవడం జరిగిందని అన్నారు. పదివేల రూపాయలు వేతనంతో నైట్ డ్యూటీ చేయించేవారని అన్నారు. ఇప్పుడు పగలు డ్యూటీ చేయమని ఎం బుక్ కార్మికులను ఇబ్బందులు పెడుతున్నారని విమర్శించారు. పగల డ్యూటీ చేస్తే 21000 వేతనం ఇవ్వాలని అన్నారు. కార్పొరేషన్ అధికారులు స్పందించి వారి సమస్యలను పరిష్కరించాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు బి.వెంకటేశ్వర్లు, వాసంతి, కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

చతుర్విధ ప్రక్రియలను ప్రదర్శిస్తున్న విద్యార్థులు , పెదకాకానిలో విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న అధ్యాపకులు

ఘనంగా శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - కొల్లిపర

గణిత శాస్త్రవేత్త శ్రీనివాస రామానుజన్ పుట్టినరోజు వేడుకలను కొల్లిపర మండలం మున్నంగిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం ఘనంగా జరిగాయి. ప్రధానోపాధ్యాయిని మునగాల ధనలక్ష్మి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు రామానుజన్ సంఖ్య అయిన 1729తో పాటు చతుర్విధ ప్రక్రియలు ప్లస్, మైనస్, డివైడెడ్ బై, ఇన్ టూ, గ్రేటర్ దెన్, లెస్దేన్ గుర్తులలో విద్యార్థులు కూర్చుని చేసిన ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు రాము విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని

నంబూరులోని శ్రీ హనుమత్ కాళీ వరప్రసాద్ ట్రస్ట్ స్కూల్లో నేషనల్ మ్యాథమెటిక్స్ డే సందర్భంగా గణిత వారోత్సవాలు న్విహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాలలోని విద్యార్థులు మ్యాథ్స్ ప్రాజెక్ట్స్ చేసి ప్రదర్శిం చారు. మాథ్స్ స్క్రీనింగ్ టెస్ట్ ఆధారంగా క్విజ్ నిర్వహిం చారు. కరస్పాండెంట్ సాయిబాబా, ఎకడమిక్ అడ్వైజర్ రాఘవేంద్ర, సిఏఓ రూప్‌కుమార్, ప్రిన్సిపల్ వాణి పాల్గొన్నారు. మ్యాథ్స్ ప్రాజెక్ట్స్‌లో మొదటి, రెండ, క్విజ్‌లో గెలుపు పొందిన జూనియర్స్, సీనియర్స్ టీమ్స్‌కు బహు మతులు అందజేశారు. కార్యక్రమానికి సహకరించిన తల్లి తండ్రులకు ఉపాధ్యాయులకు కరస్పాండెంట్ కృతజ్ఞతలు తెలిపారు.

యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - కాకుమాను

మాట్లాడుతున్న డిఎస్‌పి

యువత డ్రగ్స్‌కి దూరంగా ఉండాలని సౌత్ జోన్ డీఎస్పీ బానోదయ అన్నారు. ఎస్పీ వకుల్ జిందాల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మీట్టపల్లి కాలేజ్‌లో విద్యార్థులతో సంకల్పం కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు డ్రగ్స్ కు అలవాటుపడితే జరిగే నష్టాలు, వాటివలన ఎదురయ్యే సమస్యలు , డ్రగ్స్ కు దూరంగా ఉండటం వలన కలిగే ఉపయోగాలు గురించి తెలియచేయడం జరిగింది అంతేకాక విద్యార్థులందరితో డ్రగ్స్ కు దూరంగా ఉంటామని, జీవితాలను నాశనం చేసుకోమని ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్ఐ నరహరి, సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక గెజిట్‌ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - మంగళగిరి

కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న బాధితులు

తెనాలి రోడ్డు చేనేత వ్యాపార పరిరక్షణ, విస్తరణ బాధితుల సంఘం గుంటూరు జిల్లా కలెక్టర్ని కలిసి తెనాలి రోడ్డు బాధితులు సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో అందజేశారు. జీవనోపాధి కోల్పోకుండా, నిరాశ్రయులు రక్షించాలని, 60 అడుగుల రోడ్ విస్తరణను ఆపాలని, ప్రజల అభిప్రాయాలు తీసుకోకుండా, ఏకపక్షంగా తీసుకువచ్చిన గెజిట్ ను రద్దు చేయాలని, 200 సంవత్సరాల చరిత్ర కలిగిన ఖబరస్తాన్‌ను కాపాడాలని కోరారు.

బాధితులకు నిత్యావసరాలు అందజేస్తున్న తహశీల్దార్

అగ్ని ప్రమాద బాధితులకు చేయూత

ప్రజాశక్తి - తెనాలి

రూరల్ మండలం కఠెవరం గ్రామంలో అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన మూడు కుటుంబాలకు నిత్యావసరాలు, గ్యాస్, స్టవ్ తదితరాలను తహశీల్దార్ కె.వి గోపాలకృష్ణ అందించారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం సోమవారం తెల్లవారుజామున ఓ పూరిపాకలో గ్యాస్ లీక్ అయి జరిగిన అగ్నిప్రమాదంలో మూడిళ్లు దగ్ధం కాగా, జన్ను రాములమ్మ, జన్ను తిరుపతమ్మ, షేక్ బాషా సర్వం కోల్పోయారు. అయితే అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో ఎలాంటి ప్రాణాపాయం లేదని చెప్పారు. రెడ్ క్రాస్ తెనాలి యూనిట్ వంట పాత్రలు, భారత్ గ్యాస్ కంపెనీ సహకారంతో స్టవ్, సిలిండర్, దాత మొవ్వ సత్యనారాయణ సహకారంతో ఆర్థికంగా చేయూతనిచ్చినట్లు చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ బండి కళ్ళ ప్రసాద్, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

దీక్షల్లో పాల్గొన్న కార్మికులు

384 రోజుకు చేరిన దీక్షలు

ప్రజాశక్తి-తాడేపల్లి

న్యాయంగా తమకు రావాల్సిన బకాయిల కోసం ఎసిసి సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు చేస్తున్న దీక్షలు సోమవారం నాటికి 384 రోజుకు చేరుకున్నాయి.దీక్షలో ఏం శారద,డి రేణుక, వి లక్ష్మి,శారమ్మ దీక్షలో కూర్చున్నారు. దీక్షను సిఐటియు నాయకులు వేముల దుర్గారావు, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్,అంకయ్య, ఆదినారాయణ, ప్రారంభించారు.ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, సిఐటియు నాయకులు వేముల దుర్గారావు మాట్లాడుతూ సిమెంట్ కంపెనీ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వ వైఖరి సరైంది కాదని వారన్నారు.కార్మికుల సమస్య పట్ల ముఖ్యమంత్రి తన అధికారా న్ని ఉపయోగించి సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, నాగేశ్వరరావు, అంకయ్య, సుభాని, గురవయ్య, పిచ్చియ్య, దుర్గమ్మ, రమాదేవి, సాంబశివరావు, ఆదినారాయణ ప్రజలు పాల్గొన్నారు.

పీజీఆర్ఎస్‌లో అర్జీలు స్వీకరించిన అధికారులు

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో సందర్శకుల నుంచి సబ్ కలెక్టర్ సంజన సింహ అర్జీలు స్వీకరించారు. వివిధ సమస్యలపై తొమ్మిది అర్జీలు దాఖలైనట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. పురపాలక సంఘ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో కమిషనర్ జె.రామ అప్పల నాయుడు అర్జీలు స్వీకరించారు. టౌన్ ప్లానింగ్ విభాగానికి సంబంధించి చెంచుపేట హుడా కాలనీలో మార్క్ అపార్ట్‌మెంట్ దగ్గర నిర్మించిన ప్రహరీ గోడకు సంబంధించి, అలాగే మున్సిపల్ ఓపెన్ ఆడిటోరియం పై వంగిన చెట్టును తొలగించాలని అర్జీలు దాఖలు అయినట్లు చెప్పారు. వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

సెమీ క్రిస్మస్ వేడుకల్లో మాట్లాడుతున్న తహశీల్దార్ సిద్ధార్థ

క్రీస్తు బోధనలను అనుసరణీయం

ప్రజాశక్తి - కొల్లిపర

ప్రపంచశాంతి కోసం ఏసుక్రీస్తు బోధనలు అనుసరణీయం అని తహసీల్దార్ సిద్ధార్థ అన్నారు సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఏసుక్రీస్తు తెలిపిన ప్రేమ శాంతి కరుణ సూత్రాన్ని ప్రతి ఒక్కరు ఆచరించాలన్నారు ఈ కార్యక్రమంలో సర్వేయర్ హరికృష్ణ, మనోహర్‌రెడ్డి, వీఆర్వోలు కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

రాజ్యాధికార పార్టీ అధ్యక్షులుగా విజయకుమార్ గౌడ్

ప్రజాశక్తి - తాడేపల్లి

రాజ్యాధికారి పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా అను మోలు విజయ్ కుమార్ గౌడ్ నియమితులయ్యారు. ఆమెకు సోమవారం తాడేపల్లి ప్రెస్ క్లబ్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షులు విజిఆర్ నారగోని నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ ఆశయాలను లక్ష్యాల సాధనకు కృషి చేస్తానన్నారు. ఉపాధ్యక్షులుగా ఈర్ల వెంకటేశ్వర్లు ముదిరాజ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా కె.శ్రీనివాసరావు బడ్డేల ఎంపిక య్యారు. ఆయన్న, లుక్కా వెంకటేశ్వరరావు, గద్ది శ్రీనివాసల నాయుడు, బోయినపల్లి శ్రీదేవి, బడ్డు జయచంద్ర, రాయల్ తిరుమలరావు, హనుమోలు విజయ్ కుమార్, ఎ.పూర్ణచంద్ర రావు, జయబాబు, పి.దేవి,మురళి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్ గ్రీవెన్స్‌కు అర్జీల వెల్లువ

అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి - గుంటూరు

కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గ్రీవెన్స్‌లో అర్జీలు వెల్లువెత్తాయి. జిల్లా కలెక్టర్ ఎ.తమీమ్ అన్సారియా, జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ తదితరులు పాల్గొని ప్రజల నుండి 320 అర్జీలు స్వీకరించారు. ఇంటి స్థలాల మంజూరు కోసం వచ్చిన వికలాంగుల వద్దకు కలెక్టర్ స్వయంగా వచ్చి అర్జీ స్వీకరించారు. కార్యక్రమంలో డిఆర్ఓ ఎన్ఎస్‌కె.ఖాజావలి, డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీకుమారి, ఆర్‌డిఓ శ్రీనివాసరావు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

వక్ఫ్‌భూముల్ని కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టొద్దు

వక్ఫ్ భూములను కార్పొరేట్ కంపెనీలకు కట్టబెట్టద్దని, ముస్లింల అభివృద్ధి, సంక్షేమానికి వినియోగించాలని ముస్లిం సమైక్య వేదిక ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. చినకాకాని వద్ద ఉన్న 71.57 ఎకరాల వక్ఫ్‌భూమిని ఇండస్ట్రియల్ ఐటి పార్క్ ఎకనామిక్ కారిడార్‌గా అభివృద్ధికి ఇవ్వాలనే నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతూ గ్రీవెన్స్‌లో అర్జీ అందచేశారు. జిల్లాలో ప్రభుత్వ, ప్రైవేటు భూములు ఉన్నా ముస్లిం అభివృద్ధి కోసం దాతలు ఇచ్చిన వక్ఫ్‌భూములను కేటాయించటం సరికాదన్నారు. అర్జీ ఇచ్చిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ సలావుద్దీన్, జనరల్ సెక్రటరీ సర్దార్‌ఖాన్ ఉన్నారు.

సెల్ టవర్ నిర్మాణం ఆపాలి

చౌడవరం పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న సెల్‌టవర్ నిర్మాణాన్ని ఆపాలని కోరుతూ గ్రామస్తులు అర్జీ అందజేశారు. 70 ఇళ్లు ఉన్న గ్రామంలో ఇప్పటికే రెండు సెల్ టవర్లు ఉన్నాయని, ఇప్పుడు మరొక టవర్ ఏర్పాటు చేస్తున్నారని తెలిపారు. దీని వల్ల రేడియేషన్ పెరిగి వృద్ధులు, పిల్లలపై తీవ్ర ప్రభావం చూపిస్తుందన్నారు. గతంలో సచివాలయంలో, గ్రీవెన్స్‌లో అర్జీ ఇచ్చినా నిర్మాణం ఆపలేదన్నారు. కావున ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని సెల్‌టవర్ నిర్మాణం ఆపాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో ఎస్.మోహన్‌రెడ్డి, ఎం.లక్ష్మీపార్వతి, జి.వీరాస్వామి తదితరులున్నారు.

ఉపాధి హామీ చట్టసవరణ ఉపసంహరించుకోవాలి

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్ట సవరణను ఉపసంహరించుకోవాలని వ్యవసాయ కార్మిక సంఘం, కౌలు రైతు, రైతు సంఘాలు, సిఐటియు ఆధ్వర్యంలో గ్రీవెన్స్‌లో అర్జీ ందచేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ 2005లో వామపక్షాల ఒత్తిడి ఫలితంగా ఉపాధి చట్టం వచ్చిందన్నారు. గత 20 ఏళ్లలో గ్రామీణ పేదలకు ఆర్థికంగా, సామాజికంగా ఎంతో భరోసా కల్పించిందన్నారు. బిజెపి ప్రభుత్వం కుట్ర పూరితంగా రూ.1.10 లక్షల కోట్లు నుండి రూ.80వేల కోట్లకు నిధులు క్రమంగా తగ్గించారని, ఇప్పుడు చట్టాన్ని పథకంగా మార్చి పూర్తిగా నిర్వీర్యం చేయటానికి సిద్ధమయ్యారన్నారు. గతంలో కేంద్రం 90 శాతం నిధులు ఇస్తే చట్ట సవరణ తర్వాత ఇప్పుడు 60 శాతమే కేంద్రం ఇస్తుందని, మిగిలింది రాష్ట్రాలు భరించాల్సి ఉంటుందన్నారు. వ్యవసాయంలో పనులు లేని రోజుల్లో పేదల జీవనోపాదికి ఉపాధి హామీ ఎంతో దోహదం చేస్తుందన్నారు. అటువంటి చట్టాన్ని నిర్వీర్యం చేయటానికి బిజెపి ప్రభుత్వం చట్ట సవరణ చేసిందన్నారు. రాష్ట్రాలపై భారం పెరిగి పథకాన్ని నీరుగార్చే అవకాశం ఉందన్నారు. 125 రోజులకు పనిదినాలు పెంచుతున్నట్లు ఆర్భాటంగా చెబుతు న్నారని, మరోవైపు నిధులు కుదించటం వల్ల సగం రోజులు ఉపాధి కల్పన సాధ్యం కాదన్నారు. కావున చట్ట సవరణ ఉపసంహరించుకోవాలని, పేదల ఉపాదికి గ్యారంటీ కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు, కౌలు రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పాశం రామారావు, జిల్లా అధ్యక్షులు బి.రామకృష్ణ, రైతు సంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు బి.లక్ష్మణరావు, ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి చిష్టీ, కాకుమాను నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఉత్సాహంగా మంగళగిరి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ పోటీలు

క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు

ప్రజాశక్తి - మంగళగిరి

రాష్ట్ర ఐటీ, విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసనసభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించు కుని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం (భోగిఎస్టేట్స్)లో జరుగుతున్న ప్రీమియర్ లీగ్-4 పోటీలు రెండో రోజు ఉత్సా హంగా జరిగాయి. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం వరకు ఎనిమిది జట్ల మధ్య నాలుగు మ్యాచ్‌లు జరిగాయి.అంబేద్కర్ లెవెన్స్ ఈమని వర్సెస్ పీసీ లయన్స్ కాజ మధ్య జరిగిన మ్యాచ్‌లో పీసీ లయన్స్ కాజ జట్టు గెలుపొందింది. లెవెన్ తందర్స్ వర్సెస్ సాయి సీసీ లెవెన్ జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో లెవెన్ తండర్స్, కొత్తపేట సూపర్ కింగ్స్ జట్ల గల్లీ వారియర్స్ మధ్య జరిగిన మ్యాచ్‌లో కొత్తపేట సూపర్ కింగ్స్, పవన్ సీసీ వర్సెస్ హనుమాన్ యూత్ మధ్య జరిగిన మ్యాచ్‌లో పవన్ సీసీ జట్టు విజయం సాధించాయి. అన్ని మ్యాచ్‌లకు సామాజిక మాధ్యమాల ద్వారా స్కోర్ వివరాలను ఎప్పట ికప్పుడు లైవ్‌లో అందిస్తున్నారు. ప్రతీ మ్యాచ్‌లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచిన క్రీడాకారుడికి మంగళగిరి మార్కెట్ యార్డ్ చైర్మన్ జవ్వాది కిరణ్ చంద్ సహకారంతో రూ.మూడు వేల నగదు బహుమతి, ట్రోఫీ అందజేశారు. రెండవ రోజు జరిగిన ఈ టోర్నమెంట్‌లో మైనారిటీ సెల్ నాయకులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు,టీడీపీ నాయకులు, తెలుగు యువత నాయకులు క్రికెట్ పోటీలను పర్యవేక్షించారు.

మ్యాథ్స్ ఎక్స్‌పోను పరిశీలిస్తున్న స్కూల్ డైరెక్టర్ మున్ను

జైన్ హైస్కూల్లో మ్యాథ్స్ ఎక్స్‌పో

ప్రజాశక్తి - గుంటూరు

జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగడిగుంటలోని జైన్ హైస్కూల్‌లో సోమవారం 'మ్యాథ్స్ మార్వెల్ ఎక్స్‌పో నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మహమ్మద్ మున్ను ప్రారంభించారు. గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్ జన్మదినాన్ని స్మరించుకుంటూ, ఆయన పేరుతో విద్యార్థులు రూపొందించిన గణిత ప్రాజెక్టులు, నమూనాలు, ఆలోచనా ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు ఏర్పాటు చేసిన నమూనాలను డైరెక్టర్ మున్ను పరిశీలించి, విద్యార్థుల సృజనాత్మకతను, తార్కిక ఆలోచనా శక్తిని ప్రశంసించారు. గణితాన్ని కేవలం పుస్తకాలకే పరిమితం కాకుండా, జీవితంలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కార మార్గంగా మలచడం అభినందనీయమని ఆయన అన్నారు. కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ పి.కనకదుర్గ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

రామానుజన్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కన్న మాస్టార్

కన్నా పాఠశాలల్లో ఘనంగా గణిత దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక రైలుపేట, ఆర్టీసీ కాలనీ, వల్లూరి వారితోట, పాత గుంటూరులోని కన్నా విద్యా సంస్థలలో శ్రీనివాసరామానుజన్ జయంతిని పురస్కరించుకొని సోమవారం జాతీయ గణిత దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆర్టీసీ కాలనీ బ్రాంచ్‌లో మ్యాథమెటిక్స్ ఎగ్జిబిషన్‌లో వివిధ రకాల గణిత పజిల్స్, ఆల్జీబ్రా, వేదిక్ మ్యాథమెటిక్స్, అబాకస్ తదితర అంశాలపై విద్యార్థులే రూపొందించుకొని ప్రదర్శించిన మోడల్స్ తల్లిదండ్రులను విద్యార్థులను ఆకర్షించాయి. ఈ సందర్భంగా కన్నా విద్యాసంస్థల అధినేత డాక్టర్ కన్నా మాస్టర్ మాట్లాడుతూ మ్యాథమెటిక్స్ ద్వారా విద్యార్థి అద్భుతమైన మేధస్సుతో రాణిస్తూ ఫిజిక్స్ కెమిస్ట్రీ ఎకనామిక్స్ వంటి సబ్జెక్టులలో పట్టు సాధిస్తాడని చెప్పారు. ఆధునిక వైజ్ఞానిక శాస్త్రంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నేరవడంలో మ్యాథమెటిక్స్ ప్రధాన అంశంగా విద్యార్థులు నేర్వవలసి ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్స్ మెడల్స్ అందజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తనుజ, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మ్యాథ్స్ ఎక్స్‌పో లో పాల్గొన్న విద్యార్థులు

కెఎల్‌పి స్కూల్లో ...

స్థానిక కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో సోమవారం శ్రీనివాస రామానుజన్ జయంతిని పురస్కరించుకొని గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్ శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామానుజన్ కేవలం ప్రతిభకే కాకుండా కృషికి కూడా ప్రతీక అని అన్నారు. ఆయన సంకల్పం నేటి విద్యార్థులకు స్ఫూర్తిదాయకం అన్నారు. గణితం పట్ల విద్యార్థులు భయపడకుండా జిజ్ఞాసతో ఆలోచించే శక్తిగా స్వీకరించాలన్నారు. అనంతరం మ్యాథ్ ఒలింపియాడ్, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల మ్యాథ్స్ ఎక్స్‌పో ఆకట్టుకుంది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, అకడమిక్ కోఆర్డినేటర్ బి.శైలజ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణితాన్ని భయపడకుండా ఆనందంగా నేర్చుకోవాలి

మ్యాథ్స్ ఎక్స్‌పోలో పాల్గొన్న విద్యార్థులు

ప్రజాశక్తి - గుంటూరు

బుడంపాడులోని ప్రొడిజి విద్యాలయ్‌లో సోమవారం జాతీయ గణిత దినోత్సవం నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ ఎం.శ్రీనివాసరావు మాట్లాడుతూ గణిత విద్యార్థుల్లో తార్కిక ఆలోచన, విశ్లేషణ శక్తి, సమస్యా పరిష్కార నైపుణ్యాలను పెంపొంది స్తుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ చైతన్యవంతు కావాలన్నారు. గణితాన్ని భయపడకుండా ఆనందంగా నేర్చుకోవాలని ప్రిన్సిపాల్ వై.రథిని చౌదరి అన్నారు. స్కూల్ కరస్పాండెంట్ సూర్యకుమారి గణిత ఉపాధ్యాయులను సుమన్, రజిని, నాగబిందు, సుకన్యను అభినందించారు. అనంతరం క్విజ్, పజిల్స్, గణిత పాటలు, నృత్య ప్రదర్శనల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

సుమేధా హైస్కూల్లో గణిత దినోత్సవం

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధా హైస్కూల్లో జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి గణిత ఉపాధ్యాయులు బాబు, వేణుబాబు, దుర్గాదేవి, లావణ్య, ఎస్తేర్‌రాణిలను సన్మానించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ మాట్లాడుతూ శ్రీనివాస రామానుజన్ గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంబాబు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గణితదినోత్సవంలో పాల్గొన్న విద్యార్థులతో స్కూల్ డైరెక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి